## సాఫ్ట్‌వేర్ కంపెనీలో వాటా పేరుతో రూ.1.80 కోట్ల మోసం



**జూబ్లీహిల్స్, జులై 16, ప్రభాతవార్త:** సాఫ్ట్‌వేర్ కంపెనీలో 50 శాతం వాటా ఇస్తానని నమ్మించి దంపతుల నుంచి రూ.1.05 కోట్ల పెట్టుబడులు తీసుకుని మోసం చేసిన ఘటనపై పంజాగుట్ట ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. పినైట్ ఇన్ఫో సొల్యూ షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పమిడి నవీన్ కుమార్ యాదవ్ కంపెనీలో 50 శాతం వాటా ఇస్తానని చెప్పి 2020-21 మధ్య వట్టినాగులపల్లికి చెందిన మేకపాటి వెంకట రమణయ్య, నాగేశ్వరి దంపతుల నుంచి రూ.1.05 కోట్ల పెట్టుబడులు తీసుకున్నారు. డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా రూ.1.80 కోట్లకు సెటిల్‌మెంట్ డీడ్ చేసుకుని పలు చెక్కులు ఇచ్చినప్పటికి అవన్నీ ఖాతాలో నిధుల లేమి కారణంతో బౌన్స్ అయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్లు 316(2), 318(4) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




రంగారెడ్డి । వికారాబాద్ । మేడ్చల్

వార్త




గట్టుపల్లిలో నీరు లేక ఎండిపోతున్న మొక్కజొన్న పంట





# లొకేషన్ చేంజ్

**భూమి ఒకచోట.. సర్వేనెంబర్ మరోచోట**

**ధరణి లోపభూయిష్ట సర్వేతో తలకిందులైన రికార్డులు**

**అమ్మకానికి పెడితేగాని బయటపడని రెవెన్యూ నిర్వాకం..**

**భూములు అమ్ముకోలేక, కొనుగోలు చేయలేక తిప్పలు..**

**ఏడు దశాబ్దాల వారసత్వపు రైతుల అయోమయం**

**భూభారతిలోనూ మారని వైనం!**

**రీసర్వే చేస్తామంటున్న తహసీల్దార్**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఆ ఊరి భూములకు చలనం వచ్చింది. ఒక చోట నుంచి మరోచోటకు కదిలాయి. ఆశ్చర్యపోతున్నారా.. ఇదంతా ధరణి మాయ!. ఏళ్ల తరబడి కాస్తు చేస్తున్న భూములు రికార్డుల్లో మాయమైనాయి. సర్వేనెంబర్ ఒకచోట, భూమి మరోచోటకు మారిపోయింది. వంశపారంపర్యంగా కాస్తులో ఉన్న రైతులు విషయం తెలుసుకున్నారు. భూమి అమ్మాలన్నా, ఇతరులు కొనాలన్నా చిక్కులు తలెత్తాయి. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన భూభారతి పోర్టల్‌లోనూ ఇదే విచిత్ర పరిస్థితి నెలకొంది. తాండూరు రూరల్ మండలం బిజ్వార్ గ్రామానికి చెందిన రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఇది. గ్రామంలో సర్వేనెంబర్ 1/అ నుంచి 176/ఉ 2 వరకు వందల ఎకరాల పట్టాభూములు కాస్తులో ఉన్నాయి. గ్రామం చుట్టూ విస్తరించిన ఈ భూములన్నీ వంశపారపర్యంగా సంక్రమించినవే. తాతల ఆస్తులను సుమారు ఏడు దశాబ్ధాలుగా వారు భూములు అనుభవిస్తున్నారు. పంటలు సాగు చేసుకుంటూ జీవిస్తున్నారు. అయితే, టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ చేపట్టారు. అప్పట్లో రెవెన్యూ అధికారులు సమగ్ర సర్వే లోపభూయిష్టంగా నిర్వహించారు. దానివల్ల గతంలో వారికి కేటాయించిన సర్వేనెంబర్ల ప్రకారం ఆన్‌లైన్‌లో పరిశీలిస్తుంటే భూముల లోకేషన్ మరోచోట కనిపిస్తోంది. ఊరికి తూర్పు భాగాన ఉన్న భూములు పడ మర వైపుకు మారి పోయాయి. పడమ ర వైపు ఉన్న భూ ములు దక్షిణవైపు ఉన్నట్లు కనిపిస్తున్నాయి. ధరణి వచ్చిన సుమారు ఏడెనిమిదేళ్లు గడుస్తున్నా రైతులు వెబ్‌సైట్‌లో గమనించలేదు. ఇటీవల ఓ రైతు తన భూమి అమ్మకానికి పెట్టగా అధికారుల తప్పిదం బయటపడింది. తన సర్వేనెంబరకు సంబంధించిన భూములు వెబ్‌సైట్‌లో కనిపించలేదు. అనుమానం వచ్చిన సదరు రైతు గ్రామ పెద్దల దృష్టికి తీసుకువెళ్లారు. తీరా ఊరందరి భూములే మారిపోయాయని గుర్తించి అయోమయానికి గురవు తున్నారు. ధరణి నుంచి ఇటీవల మారిన భూభారతి పోర్టల్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అధికారులు రీ సర్వే నిర్వహించి తమ పట్టాపాసు పుస్తకాల ప్రకారం కాస్తులో ఉన్న విధంగా యథావిధిగా కొనసాగించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై రిటైర్డ్ వీఆర్వో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఇది ముమ్మాటికీ తమ పొరపాటు ఉందని చెప్పారు. దీన్ని సవరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బిజ్వార్ గ్రామ భూములు, సర్వేనెంబర్లపై భూభారతిలో మార్పిడి చేసుకునే అవకాశం ఉందని తాండూరు తహశీల్దార్ తారాసింగ్ చెప్పారు.

రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. తమకు లిఖితపూర్వక అర్జీ పెట్టుకుంటే ప్రభుత్వం త్వరలో నిర్వహించే రీసర్వే కార్యక్రమంలో బిజ్వార్‌కే తొలి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ భూములకు కొత్త సర్వేనెంబర్లు ఇవ్వాలా, లేక వంశపారపర్యంగా కొనసాగిన నెంబర్లే కేటాయించాలనా ఉన్నతాధికారులు నిర్ణయిస్తారని వివరించారు.

దేవుడా....

# ఎందుకింత కాఠిన్యం?

## వాన కోసం కప్పల కావిడి!



కడ్మూరు శివాలయంలో భజనలు చేస్తున్న దృశ్యం



మండలపల్లిలో కప్పకావడితో ఇంటింటికీ తిరుగుతున్న మహిళలు

**ఊరంతా తిరుగుతూ పూడూరులో మహిళల వానపాటలు**

**వరుణుడు కరుణించాలని కుంబాభిషేకాలు.. భజనలు**

**అడుగంటిన భూగర్భ జలాలు.. ఎండిన ఈసీనది**

**వాగులు వంకల్లో కానరాని నీరు**

**మొలకెత్తకుండానే మాడిపోయిన విత్తనాలు**

**ఖరీఫ్ సాగుపై రైతుల ఆందోళన**

**పూడూరు, జులై 16 ప్రభాతవార్త:** ఏటా వానాకాలం వచ్చిందంటే వరి పండే నెలలు పచ్చదనంతో కళకళలాడుతూ కనిపిస్తాయి. నల్లని మబ్బులు, చల్లని గాలుల మధ్య భూమిని తడిపి, చెరువులను నింపి, రైతులకు వ్యవసాయ పనుల్లో ఉత్సాహాన్ని ఇవ్వాల్సిన తుంపరల వర్షాలు జాడలేకుండాపోయాయి. చిగురించిన చెట్లతో పచ్చని తివాచీ పరిచినట్లుండే ప్రకృతి వికృతంగా మారుతోంది. జులై రెండో వారంలో ఉన్నా వేసవి నాటి పరిస్థితులే కొనసాగుతున్నాయి. వరుణుడి జాడ కోసం ఆకాశం వంక చూసి కళ్ళు కాయలు కాచేలా .. నేల తల్లి ఎదురుచూస్తోంది. పచ్చని పైరు బదులు పగుళ్లు ఇచ్చిన నేలలు దర్శనమిస్తున్నాయి. నల్లమబ్బులు లేవు, మెరుపుల జాడ అసలే లేదు. చెమట చిందించే రైతు గుండెల్లో కన్నీటి హోరు మాత్రమే ఉంది.

"వాన దేవుడా.. ఎందుకంత కఠినత్వం నీకు" అంటూ రైతులు రోదిస్తున్నారు. ఈ నేపథ్యంలో పూడూరు రైతులు వరుణుడి కరుణ కోసం కనిపించిన ఆలయాలకు పరుగులు తీస్తూ దేవుళ్లకు మొక్కుతున్నారు. భజనలు చేస్తున్నారు, పరిపరివిధాల వేడుకుంటున్నారు. గ్రామాల్లో సబ్బండ వర్గాల ప్రజలు మ్రొక్కని దేవుడు లేడు. ఏ గ్రామంలో చూసినా మహిళలు కప్పకావడితో పాటలు పాడుతూ ఇంటింటికి తిరిగి బిందెలతో నీళ్ల పోయించుకొని పొద్దస్తమానం తడుస్తూ వానదేవుడి జపం చేస్తున్నారు. వాన దేవుడి రాక కోసం జరిపే ఆచారాలలో కప్పల కావిడి తంతు ఒకటి. వానలు పడితే చెరువులు నిండుతాయి. "తెప్పలుగ చెరువు నిండిన కప్పలు పదివేలు చేరు.." అని బద్దెన అన్నట్టు వాన వస్తే కప్పలు చెరువు నిండా చేరుతాయి. మరి వాన రాకపోతే? కప్పలను పురమాయించి వానలను తెప్పించాలనేది నమ్మకం. అందుకే పూడూరు రైతులు కప్పల కావడి సంబురం చేస్తున్నారు. కప్ప తల్లికి పెళ్లి చేస్తే వరుణదేవుడు కావిళ్లతో నీళ్లు పంపుతాడని, వాడలన్నీ నింపుతాడని విశ్వసిస్తున్నారు. కప్పతల్లి గడప తొక్కితే శుభసూచకంగా భావిస్తామని, కప్ప ఎగిరితే పొలంలో వానలు పడి బంగారం పండుతుందని తమ నమ్మకం అని ఇక్కడి రైతులు వివరించారు.

**కప్పల్ని పూజిస్తే వర్షాలొస్తాయని నమ్మకం**

వర్షాలు సకాలంలో పడనప్పుడు స్త్రీలు ఒక బోదురు కప్పను పట్టుకొని, పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టి పసుపు గుడ్డతో రోకలి మీద కట్టి, లేదా ఒక కావడి భుజాన వేసుకొని రెండు తట్టల్లో కప్పలను పెట్టి అవి ఎగిరిపోకుండా వేప మండలు వేసి ఊరంతా తిప్పటం అనాదిగా వస్తున్న సంప్రదాయమని చెప్పారు. వీళ్లవెంట కొందరు పేరంటాళ్ళు పళ్లెంలో పసుపూ, పువ్వులూ, పత్రీ పట్టుకుని కోలన్న పుల్లలతో వాయిస్తూ పాటలు పాడుతారు. రెండు ప్రక్కలా తట్టల్లో కప్పలను పెట్టి "వానాలమ్మ వచ్చేనూ..... వరిచేలు పండేనూ.." అంటూ పాడుకుంటూ ఇంటింటికీ తిరుగుతూ యాచిస్తారు. కప్పలు బెక బెక మంటే వర్షాలొస్తాయనీ, అలాంటి కప్పల్ని పూజిస్తే వర్షాలొస్తాయనీ గ్రామస్తుల నమ్మకం అని ఇక్కడి పెద్దలు చెప్పారు. అనావృత్తి పరిస్థితిలో వర్షం >>2



వంట పొలాలను పరిశీలిస్తున్న కలెక్టర్ దీపక్ తివారీ

# వర్షాలు కురియకపోతే...

## ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోండి

**రైతులకు వికారాబాద్ కలెక్టర్ దీపక్ తివారీ సూచన**

**ధారూర్, జులై 16, ప్రభాతవార్త:** కరీఫ్ సీజన్‌లో వర్షాలు ఇంకా కురవని పక్షంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసేలా ప్రోత్సహించాలని కలెక్టర్ దీపక్ తివారీ వ్యవసాయాధికారులను ఆదేశించారు. రైతు నేస్తం సమావేశాల ద్వారా ఎరువుల లభ్యతపై రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆయన స్పష్టం చేశారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తూ, ఆధునిక సాంకేతికత, ప్రభుత్వ సబ్సిడీలు, అంతర పంటల సాగు లాభాలను వివరించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం ధారూర్ మండలంలో ఆయన ఆకస్మికంగా పర్యటించి, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని, ముఖ్యంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపట్టే డిజిటలైజేషన్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. బిఎల్‌ఓలు ఇంటింటికి పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలు వంద శాతం తిరిగి వచ్చేలా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తండాలలోని ప్రజలకు సైతం ఈ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించి, డేటా సేకరణను వేగవంతం చేయాలని, గ్రామాల్లో >>2

# ఎన్ని ఫారాలు ఇచ్చారు?

**✦'సర్' ప్రక్రియపై కలెక్టర్ ప్రశ్నల వర్షం ✦డిజిటలైజేషన్ వేగం పెంచాలని ఆదేశం**



బిఎల్‌ఓలను ప్రశ్నిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

**శామీర్‌పేట, జులై 16, ప్రభాతవార్త :** శామీర్‌పేటలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించి పరిశీలించారు. ఓటర్ల ఫారాలు పంపిణీ, స్వీకరణను, వాటి డిజిటలైజేషన్‌ను కూడ వేగవంతం చేయాలని బిఎల్‌ఓలకు కలెక్టర్ సూచించారు. గురువారం శామీర్‌పేట గ్రామంలో కొనసాగుతున్న సర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ బిఎల్‌ఓలకు ఎన్ని ఫారాలు ఇచ్చారని, ఎన్ని పంపిణీ చేశారని, ఇప్పటి వరకు నింపిన ఫారాలు ఎన్ని తీసుకున్నారని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా తీసుకున్న ఫారాలను ఎలా డిజిటలైజేషన్ ఏ విధంగా చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఫారాలు పూరించటంలో ఓటర్లకు అవసరమైన మేర సహాయం అందించాలని బిఎల్‌ఓలకు కలెక్టర్ మనుచౌదరి సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట తహసీల్దార్ శ్రీనివాస్, గ్రామ జిపిఓ శ్రీనివాస్, బిఎల్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు.



స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ వద్ద రథోత్సవానికి స్వాగతం పలుకుతున్న భక్తులు

# జగన్నాథునికి నీరాజనం

**రంగారెడ్డి జిల్లాలో పలుచోట్ల వైభవంగా రథయాత్ర**

**శంషాబాద్ జులై 16, ప్రభాతవార్త :** శంషాబాద్ మండల పరిధిలోని ముచ్చింతల్ స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీలో గురువారం జగన్నాథుని రథోత్సవం అత్యంత వైభవోపేతంగా, కనులపండువగా సాగింది. పూరి జగన్నాథ సంప్రదాయాన్ని స్మరింపజేస్తూ సాగిన ఈ రథోత్సవంలో పాల్గొనేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ముచ్చింతల్ శ్రీరామనగరం భక్తజన సంద్రంగా మారింది. ఉత్సవాల్లో భాగంగా పూజాది కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. రథోత్సవం సందర్భంగా బాలభద్ర, సుభద్ర సమేత శ్రీ జగన్నాథ స్వామివారిని అత్యంత రమణీయంగా అలంకరించి, ప్రత్యేకంగా అలంకరించిన దివ్య రథంపై అధిష్టింపజేశారు. భక్తుల జయజయధ్వానాలు, హరే కృష్ణ.. హరే రామ నామస్మరణలు, మంగళవాయిద్యాల నడుమ రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. చిన్న, పెద్ద తేడా >>2



# వారాహి.. వరాహ ముఖి నమో నమః

సకల విఘ్నాలను తొలగించి, శత్రు భయాల నుంచి విముక్తి ప్రసాదించే లలితా త్రిపురసుందరి సేనాధిపతి... వరాహ ముఖంతో, శంఖ చక్ర గదాధారిణిగా గురువారం నుంచి దర్శనమిచ్చారు. ఉగ్రరూపిణి, కరుణామయి అయిన వారాహి దేవి నవరాత్రులు జిల్లాలో వైభవంగా ప్రారంభమయ్యాయి. తమ పాలిట కల్పవల్లిగా భక్తులు కొలుస్తున్నారు.

# డోలమ్మ డోల్ డోల్

**గోల్కొండ జగదాంబికా మహంకాళి బోనాల జాతర షురూ**

**రాష్ట్ర ప్రభుత్వం తరపున బంగారు బోనం, పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్**





తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాన్ని ప్రతిబింబించే ఆషాఢమాస బోనాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. చారిత్రాత్మకమైన శ్రీ జగదాంబికా మహంకాళి అమ్మవారికి 11 బోనాలతో కుమ్మరులు తొలి బోనం సమర్పించి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్ లంగర్‌హౌస్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం తరఫున బంగారు బోనం, పట్టు వస్త్రాలను మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 15.05 కోట్లను ఈ ఉత్సవాల కోసం కేటాయించింది. బోనాలను సమర్పించేందుకు వచ్చిన భక్తులతో గోల్కొండ కోట కిటకిటలాడింది. ఈ వేడుకల్లో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో పాటు పలువురు ప్రముఖులు జగదాంబిక అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పట్టు వస్త్రాలు, బోనం సమర్పించారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారికి సమర్పించే తొలి బోనంతో ప్రారంభమై లష్కర్ మహంకాళి జాతర, పాతబస్తీ లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారి ఉత్సవాల వరకు సాగే ఈ సంబురం యావత్ తెలంగాణకు ఒక సరికొత్త పండుగ వాతావరణాన్ని, ఉత్తేజాన్ని తీసుకువస్తుంది.

# శివోహం... అమోఘం



తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ప్రముఖ సాంస్కృతిక సంస్థ స్పందన ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన వేదికపై నిర్వహించిన శివోహం... అమోఘం నృత్య రూపకం ప్రేక్షకులను ఆధ్యాత్మిక లోకంలో విహరింపజేసింది. పరమశివుడిని కీర్తిస్తూ ఈ సంగీత నృత్యభరిత కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా ఏర్పాటు చేశారు.

చిన్నారులు ప్రదర్శించిన లింగాష్టకం (బ్రహ్మమురారి సురార్చిత లింగం), శంభో శివశంభో స్వయంభో, నమోనమః శివాయ, ప్రభుం ప్రాణనాథం, ఆనందతాండవమాయో శివుడు, హరహర శంభో గౌరీశ, కాశీపురానాథాయ కాలభైరవాయ నమః తదితర భక్తిరస ప్రదర్శనలు ప్రేక్షకులను తన్మయులను చేశాయి.

-ప్రభాతవార్త, హైదరాబాద్



16కెల్‌సిఆర్,పిఎచ్ః01 చెరువు పరిశీలిస్తున్న కాంగ్రెస్ నేతలు

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి పనులు

**పిఎసిఎస్ ఛైర్మన్ భీంరెడ్డి**

**కుల్కచర్ల,జులై 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని పిఎసిఎస్ ఛైర్మన్ భీంరెడ్డి ,మార్కెట్ కమిటి ఛైర్మన్ ఆంజనేయులు అన్నారు. గురువారం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని అంతారం చెరువు ముందు నీరుకు అడ్డుగా ఉన్న కట్టను తొలగించాలని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చెరువు నీరు విస్తీర్ణం పెంచాలంటే నీటి అడ్డుగా ఉన్నకట్టను తొలగించాలని పేర్కొన్నారు.త్వరలోనే పనులు ప్రారంభిస్తునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పృధ్విరాజ్ గౌడ్, మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, మాజి ఎంపిపి ఆంజిలయ్య,రాంపూర్ సర్పంచ్ తిరుపతయ్య,పిఎసిఎస్ డైరెక్టర్ ఆనందం,మార్కెట్ కమిటి డైరెక్టర్ భరత్‌కుమార్ రెడ్డి, జాలిల్, సాయన్న,శివనందు,తదితరులు పాల్గొన్నారు.



ఆలయానికి విరాళం అందజేస్తున్న ఆంజనేయులు

## ఆలయాలు అభివృద్ధిచేయడమే లక్ష్యం

**వడ్డె ఆంజనేయులు**

**కుల్కచర్ల,జులై 16, ప్రభాతవార్త:** ఆలయాలకు అభివృద్ధిచేయడమే తమ లక్ష్యమని హిందూ ధర్మకర్త వడ్డె ఆంజనేయులు అన్నారు. గురువారం మండల కుల్కచర్ల గ్రామంలో మైలమ్మ చెరువు ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యుల పిలుపు మేరకు హిందూ ధర్మకర్త వడ్డె ఆంజనేయులును వెంటనే స్పందించి రూ. 50వేలు అర్థిక పాయం అందజేశారు.అనంతరం కమిటి సభ్యులు సన్మాపించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా హిందూ ధర్మకర్త వడ్డె ఆంజనేయులు మాటాడుతూ... గ్రామీణ ప్రాంతంలో అలయలను అభివృద్ధి చేయడం ఎంతో అనందంగా ఉందన్నారు.ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించడమే తన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో రాంద్రయ్య, ప్రేమ్‌ప్రకాష్, బాల్‌రెడ్డి, శ్రీశైలం, రాజయ్య,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి పభుత్వం పెద్దపీట

**ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్‌రెడ్డి**

**పూడూరు, జులై 16, ప్రభాతవార్త :** రైతుల సంక్షేమానికి రాష్ట్ర



పూడూరు పిఎసిఎస్‌లో రైతులకు యూరియా బస్తాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ రఘునాథ్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.గురువారం పూడూరు మండలకేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ పట్లోళ్ల రఘునాథ్‌రెడ్డితో కలిసి రైతులకు యూరియా బస్తాల పంపిణీ,రూ.40 లక్షల విలువచేసే గోల్డు,దీర్ఘకాలిక లోన్ల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదిరైతు ప్రభుత్వం,రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకుంటుందని వివరించారు.రైతుల అభివృద్ధికి సహకార సంఘాలు అందిస్తున్న రుణ సదుపాయాలు అభినందనీయమన్నారు.పిఎసిఎస్ (సొసైటీ)ద్వారా తీసుకున్న రుణాలను వ్యవసాయ రంగానికే వినియోగించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకమిటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి,పిఎసిఎస్ వైస్‌చైర్మన్ సురేందర్ ముదిరాజ్,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఖిజర్‌పాష,ఎఓ లావణ్య,పిఎసిఎస్ కార్యదర్శి ఖలీల్,జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి అజీంపటేల్,పిఎసిఎస్ పాలక వర్గ సభ్యులు,పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన ఉప్పల వెంకటేష్

**తలకొండపల్లి, జులై 16, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన ముక్తాల్ రవీందర్ గౌడ్ ను బుధవారం నాడు మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, ఉప్పల వెంకటేష్, రాంపూర్ సర్పంచి వట్టెలా నిర్మల శ్రీశైలం యాదవులు పరామర్శించారు. ఇటీవల యాక్సిడెంట్కు గురై హైదరాబాదులో చికిత్స పొందుతున్న ముక్తాల రవీందర్ గౌడ్‌ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని, అతనికి మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా డాక్టర్లను ఉప్పల వెంకటేష్ కోరారు. అనంతరం అతనికి మనోధైర్యాన్ని ఇచ్చి త్వరగా కోలుకుంటావని ధైర్యం చెప్పారు. ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్న ఉప్పల వెంకటేష్ తనయుడు డాక్టర్ అఖిల్ను కలిసి ఆయన వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట రాంపూర్ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ , మత్స్యకారుల సొసైటీ సెక్రెటరీ శేఖర్ ముదిరాజ్ బచ్చ మనోహర్ యువ నాయకులు పాండు ముదిరాజ్ రమేష్ ముదిరాజ్ మల్లేష్ చందు తదితరులు.ఈ సందర్భంగా ఆయన కీపాడ్ మత్స్యకారుల సొసైటీ సెక్రెటరీ శేఖర్ ముదిరాజ్ బచ్చ మనోహర్ యువ నాయకులు పాండు ముదిరాజ్ రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు చేర్చే బాధ్యత కార్యకర్తలదే

**డివిజన్ అధ్యక్షుడు రాజేశ్**

**ఘట్‌కేసర్ రూరల్, జులై 16, ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని పోచారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రె రాజేశ్ అన్నారు. పోచారం డివిజన్ పరిధిలోని వెంకటాపూర్, కొర్రెముల గ్రామాల్లో గురువారం పర్యటించి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ జెండాలను ఏగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఎస్. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, లీగల్ సెల్ న్యాయవాది పి. అమరేందర్‌రెడ్డి, డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు బాస్కర్‌రెడ్డి, నర్రీ శ్రీశైలం, ఎస్సీ సెల్ మాజీ మహిళా అధ్యక్షురాలు ఏర్ర మాధవి, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు ఏర్ర రాజు, మాజీ వార్డు సభ్యురాలు భోజిరెడ్డి, పసులాది నర్సింగ్‌రావు ముదిరాజ్,బండ్లగూడ నగేశ్, కే. వినోద్, బి. నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**తలకొండపల్లి, జులై 16, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన ఇటమోని కృష్ణయ్య అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నాడు. అతని వైద్య ఖర్చుల నిమిత్తం గురువారం నాడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అతని చికిత్స నిమిత్తం నాలుగు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవంచ నర్సింహారెడ్డి ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవంచ నరసింహారెడ్డి, చెన్నారం గ్రామ సర్పంచ్ రాజు నాయక్ నాయకులు మల్లేష్ శ్రీశైలం తదితరులున్నారు.

# గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

**తలకొండపల్లి, జులై 16, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామంలో బుధవారం నాడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.20 లక్షల రూపాయలతో నిర్మించే గ్రామపంచాయతీ భవన నిర్మాణం, పదిహేను లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ నియోజవర్గంలో పలు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, నియోజవర్గంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పనకు కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గం లో అన్ని అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు అమలు జరుపుతున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలను ఆదుకునేందుకు కల్యాణలక్ష్మి పథకం

**దోమ.జులై 16 ప్రభాతవార్త:** ప్రభుత్వం అన్ని వర్గాల పేదలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు అమలుచేయడం జరుగుతుందని పర్గి ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి అన్నారు.గురువారం నాడు దోమ మండల కేంద్రములోని రైతువేదిక భవనంలో మండలములోని ఆయా గ్రామాల ప్రజలకు మంజూరు అయిన కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత పరిగి నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వంఅమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ కార్యకర్తలు ఆయా గ్రామప్రజలకు వివరించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఉన్న పాతసంక్షేమ పథకాలు కొనసాగిస్తూ కొత్త పథకాలు అమలు చేయడంజరుగుతుందని అన్నారు.పరిగి నియోజక వర్గానికి ఇప్పటి వరకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజురుచేయడం జరిగిందని ఈ సంవత్సరము 2500 ఇండ్లు మంజురు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఇంటికి కొత్త రేషన్‌కార్డులు అందించి ఒక్కొక్కరికి 6 కిలోల సన్నబియ్యం అందించి కడుపునింపుతున్నామని అన్నారు.ప్రతి ఇంటికి 200 లోపు యూనిట్లకు ఉచితవిద్యుత్,ప్రతి రైతుకు ఎకరాకు 6000 వేల రూపాయలు రైతుభరోసా అందించి ప్రజా ప్రభుత్వంగా గుర్తింపు పొందుతున్నామని వివరించారు.తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతి ఇంటికి ఇందిరమ్మజీవితభీమా పథకం ద్వారాఆకస్మికంగామరణిస్తే 5 లక్షల రూపాయల నష్టపరిహారం అందించడము జరుగుతందని అన్నారు.మహిళను అన్ని రంగాల్లో అబివృద్ధి చేసేందుకు మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు,ఆర్‌టిసి బస్సులుఅందించడము జరుగుందని తెలిపారు.ఈ సందర్భముగ దోమ మండలములో 117 మంది లబ్దిదారులకు1 కోటి 17 లక్షల13 వేల 572 రూపాయల విలువ గల కల్యాణలక్ష్మి,,సాదిముబారక్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమములో దోమ తహాసిల్దార్ రవిందర్, ఎంపిడిఓ గ్యామా,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు దోరిశెట్టి శాంత కుమార్,దోమ సర్పంచ్ శివకుమార్‌రెడ్డి,మాజిసర్పంచ్ అశోక్‌రెడ్డి, నరెందర్ రెడ్డి,రాఘవేందర్‌రెడ్డి,రాములునాయక్,లబ్దిదారులు,అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదవశత్తు బావిలో పడ్డ జింక - రక్షించిన అధికారులు

**మర్పల్లి, జులై16, ప్రభాతవార్త :** మర్పల్లి మండల పరిధిలోని బూచన్‌పల్లి గ్రామంలోని రత్నం వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు ఒక జింక బుధవారం రాత్రి బావిలో పడింది.గురువారం నాడు రోజుమాదిరిగా పొలానికి వచ్చిన యజమాని రత్నం బావిలో చూడగా ఒకజింక కనబడడంతో ఆవిషయాన్ని గ్రామస్తులకు తెలుపగా ఈ నోటా ఆ నోటా గ్రామ ప్రజలందరికి తెలిసిపోగా పలువురు గ్రామ ప్రజలు వ్యవసాయ బావి వద్దకు చేరు కున్నారు.ఫారెస్టు

బావిలో పడిన జింకను రక్షించిన అధికారులు



అధికారులకు ఈసమాచారాన్ని చేరవేయడంతో ఫారెస్టు అధికారులు తాండూర్ యఫ్ఆర్ శ్రీదేవి,సరస్వతి,ఎఫడిఓ వెంకటేశం, అటవీశాఖా సిబ్బంది అక్కడికి చేరుకుని 40 గజాల లోతులో ఉన్నా పాడు పడ్డ బావిలో పడ్డ జింకను రక్షించడానికి గ్రామస్తుల సహాయక సాకారాలతో సహాయకచర్యలు చేపట్టారు, పాడుపడ్డ బావిలోకి దిగి జింకను అత్యంత జాగ్రత్తగా తీశారు. అనంతరం జింకకు వైద్య పరీక్షలు నిర్వహించి స్వల్పగాయాలైనా జింకను సమీప అటవీ ప్రాంతంలో వదిలి పెట్టినట్లు అధికారులు తెలిపారు.

# దేవుడా ఎందుకింత కాఠిన్యం?

(మొదటి పేజీ తరువాయి)

కోసం రైతులు ఎదురు చూసే సమయంలో వాన దేవుడి కోసం చేసే ఆచారాలలో ఇదొకటి. మట్టి మూకుడులో కప్పలనుంచి వాటిపైన తంగేడాకు ఉంచి ఆ మూకుణ్ణి నెత్తి మీద పెట్టుకుని లేదా కావడిలో పెట్టి "వాన దేవా......" అని పాడుతూ భిక్షానికి వస్తారు. వర్షలక్షి ్మ ఈ రూపంలో వచ్చిందని నమ్మిన స్త్రీలు భిక్షం వేస్తారు. కావడి తగిలించుకున్న వారు "బూమెమ్మ కదుపునా బుగ బుగా పొగిలింది.. కన్నీటి పొంగులే, పెన్నేటి కాలువా? ఓ వాన దేవా?, ఏరులూ చెరువులూ ఏకమై పొరల్ల మా కొంద్ర వండల" అంటూ కొన్ని గ్రామాల్లో జానపద బాణీ వినిపిస్తున్నారు.

మరోపక్క పురుషులు సైతం గ్రామాల్లోని దేవాలయాల్లో కుంబాభిషేకాలు చేస్తూ.. భక్తిశ్రద్ధలతో నిర్విరామంగా చిరుతల రామాయణం, మహాభారతం, రాకంచెర్ల వెంకటదాసులవారి కీర్తనలు తదితర భజన కార్యక్రమాలు నిర్వహించి వరదపాశం (పాయసం) పంపిణీ వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలో పంటపొలాలు నెర్రెలుబారి బీళ్లుగా దర్శనమిస్తున్నాయి.

**బీళ్లుగా మారుతున్న భూములు**



ఎండిన ఈసినది (పెద్దవాగు)

ఖరీఫ్ సీజన్ తొలినాళ్లలో కురిసిన ఓ భారీ వానకు మండలంలోని 32 గ్రామ పంచాయతీలు, వాటి అనుబంధ గ్రామాల్లో సుమారు 20 వేల ఎకరాల్లో పత్తి, 7 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 13 వందల ఎకరాల్లో కందులు, తొమ్మిది వందల ఎకరాల్లో వరి, మిగతా స్వల్పకాలిక పంటలను సుమారు 70 శాతం మంది రైతులు విత్తుకున్నారు. సొంత ఎద్దులు ఉన్న రైతులు పొలంలో తేమ ఉన్న సమయంలోనే ముందుగా విత్తనాలు విత్తుకోగా, కిరాయి ఎవుసంపై ఆధారపడే మిగిలిన రైతులు మూడు నుండి నాలుగు రోజుల వ్యవధిలో విత్తనాలను విత్తుకున్నారు. అప్పట్లో వాతావరణ శాఖ సూచనలు కూడా అనుకూలంగా ఉండటంతో రైతులు వాటిని పాటించారు.

## ఫోటోగ్రాఫర్‌లకు బిల్లులు చెల్లించాలి

**శామీర్‌పేట, జులై 16, ప్రభాతవార్త :** అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో ఫోటో గ్రాఫర్‌గా విధులు నిర్వహించినందున బిల్లులు చెల్లించటంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఎన్నికల విధి నిర్వాహణలో పనిచేసిన ఫోటో గ్రాఫర్స్ అలియాబాద్, మూడుచింతలపల్లి మండలాల ఫోటోగ్రాఫర్స్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, మల్లేశ్, ఎ.నరేందర్ ఆందోళన వ్యక్తం చేశారు. అదే ఎల్లంపేట్ మున్సిపాల్టీలో, మూడుచింతలపల్లి మున్సిపాల్టీలో ఫోటో గ్రాఫర్స్‌కు ఎన్నికల బిల్లులు చెల్లించారని, అదే అలియాబాద్ మున్సిపల్ అధికారులు మాత్రం ఫోటోగ్రాఫర్స్‌కు బిల్లులు ఇవ్వటంలో జాప్యం చేస్తున్నారని, మున్సిపల్ కమిషనర్‌కు ఎన్నికల్లో పనిచేసిన ఫోటోల బిల్లులు ఫోటో గ్రాఫర్స్‌కు బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ విషయంపై అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేసి ఎన్నికల్లో పనిచేసిన ఫోటోగ్రాఫర్స్ బిల్లును ఇప్పించాలని కోరారు. అలియాబాద్ మున్సిపల్ అప్పటి మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ బదిలీ కావటం, ఇటీవల నూతన కమిషనర్‌గా ఎన్.వెంకట్‌రెడ్డి రావటం జరిగింది. మున్సిపల్ ఎన్నికల విధులు గత జనవరి 28నుంచి 2వ సాదారణ సమావేశం ఎన్నికల నిర్వాహణ పూర్తి వరకు పనిచేశామని ఇంత వరకు బిల్లులు ఇవ్వలేదని వెంటనే ఫోటోగ్రాఫర్స్‌కు బిల్లులు ఇప్పించాలని చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డిని వారు కోరారు.

## రైతు సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

**.. అక్రమ నియామకాలు రద్దు చేయాలి**

**కీసర, జులై 16, ప్రభాత వార్త:**

తెలంగాణలో రైతు సహకార సంఘాల ఎన్నికలను నిర్వహించకుండా డైరెక్టర్లు, చైర్మన్లు, వైస్ చైర్మన్లను నామినేషన్ ద్వారా నియమించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీజేపీ నాయకులు విమర్శించారు. ఓటమి భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ ఎన్నికలను పక్కనపెట్టి తమ పార్టీ నాయకులకు పదవులు కట్టబెడుతోందని ఆరోపించారు.రైతులు తమ ప్రతినిధులను తామే ఎన్నుకునే అవకాశాన్ని ప్రభుత్వం హరించిందని, సహకార రంగాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు సహకార సంఘాలకు వెంటనే ప్రజాస్వామ్యపద్ధతిలోఎన్నికలునిర్వహించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ఎన్నికల షెడ్యూల్ ప్రకటించకపోతే భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులతో కలిసిపెద్దఎత్తునఆందోళనలుచేపడతామని హెచ్చరించారు.

## 7, 8 తేదీల్లో విజన్ ఇండియా జాతీయ సదస్సు

**షాద్‌నగర్, జులై 16, ప్రభాతవార్త :** కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి, తెలంగాణ బీజేపీ సీనియర్ నాయకుడు జి. కిషన్ రెడ్డిని పాలమూరు యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్, పాలమూరు యూనివర్సిటీ అనుబంధ కళాశాలల సంఘం అధ్యక్షుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, ఓఎస్డీ మధుసూధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఆగస్టు 7, 8 తేదీల్లో కాన్హా శాంతివనంలో పాలమూరు యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "విజన్ ఇండియా-2047" జాతీయ సదస్సుకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి అందజేశారు. ప్రతినిధుల బృందం మాట్లాడుతూ, ఈ జాతీయ సదస్సుకు



కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖ విద్యావేత్తలు, విధాన నిర్ణేతలు, వివిధ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు హాజరుకానున్నట్లు వివరించింది. పాలమూరు యూనివర్సిటీ జాతీయ స్థాయిలో మరింత అభివృద్ధి చెందేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగుతుందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు.

## జగన్నాథునికి నీరాజనం

(మొదటిపేజీ తరువాయి)

లేకుండా భక్తులంతా భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగి తరించారు. త్రిదండి చినజీయర్ స్వామి పర్యవేక్షణలో ఆశ్రమ నిర్వాహకుల నేతృత్వంలో ఈ రథోత్సవ వేడుకలు జరిగాయి. 108 దివ్యదేశాల ప్రతిరూపాలు కొలువై ఉన్న ఈ పవిత్ర ప్రాంగణంలో, జగన్నాథుని రథోత్సవం జరగడం పట్ల భక్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. వచ్చిన భక్తులందరికీ ఆశ్రమ నిర్వాహకులు ప్రత్యేకంగా తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

**షాద్‌నగర్‌లో**

**షాద్‌నగర్, జులై 16, ప్రభాతవార్త :** పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో కళింగ కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ పెంటయ్య, మురళీమోహన్ అప్పి, సుదీర్, అశోక్, ఎస్పీ శివ, పినమోని గోపాల్, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ లోహాటి, తంగడపల్లి శంకర్, మాజీ జెడ్పీటీసీ సాయికృష్ణ, జయప్రకాష్, మురళి, గంగమణి సత్తయ్య, రవితేజతో పాటు పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు. రథయాత్రలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు శ్రీ జగన్నాథ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం రథయాత్రలో భక్తులతో కలిసి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కళింగ కల్చరల్ కమిటీ నిర్వాహకులను అభినందించారు.

ప్రపంచ ప్రసిద్ధి చెందిన పూరీ జగన్నాథ రథయాత్ర సందర్భంగా షాద్‌నగర్ ఆర్టీసీ కాలనీలోని జగన్నాథ స్వామి ఆలయాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి అందె బాబయ్య సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పూరీ జగన్నాథ రథయాత్ర భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. ప్రతి ఏడాది భక్తుల వద్దకే స్వయంగా జగన్నాథుడు విచ్చేసి దర్శనమివ్వడం ఈ మహోత్సవం విశిష్టత అని పేర్కొన్నారు. జగన్నాథుడు, అన్నయ్య బలభద్రుడు, సోదరి సుభద్రాదేవితో కలిసి రథయాత్రగా భక్తులకు దర్శనమివ్వడం భక్తి, సమానత్వం, సనాతన ధర్మ వైభవానికి ప్రతీక అని తెలిపారు. ధర్మానికి విరుద్ధంగా నడిచే శక్తులు చివరికి జగన్నాథుని రథచక్రాల కింద నలిగిపోతాయనే విశ్వాసం భక్తుల్లో ఉందని, ధర్మాన్ని అనుసరించే వారిపై స్వామివారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.

పూరీ జగన్నాథ ఆలయంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ మహోత్సవం నేడు దేశవ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహించబడు తోందని తెలిపారు. షాద్‌నగర్‌లో కూడా ఒడిశా రాష్ట్రానికి చెందిన భక్తులు ప్రతి సంవత్సరం రథయాత్ర ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. జగన్నాథ స్వామి అనుగ్రహంతో దేశంలో ధర్మరక్షణ, సమాజంలో శాంతి, ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్, నరసింహ గౌడ్, మల్చం మురళి, రాట అశోక్, వంశీకృష్ణ, శ్రీనివాసాచారి, మల్చం రాము, రవి నాయక్ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కోట్‌పల్లి మండల కేంద్రంలో మాట్లాడుతున్న కోట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తేనె రాంచంద్రారెడ్డి

## ఓటరు నమోదుని రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం సరికాదు

**-కోట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తేనె రాంచంద్రారెడ్డి**

**కోట్‌పల్లి, జులై 16, ప్రభాతవార్త:** రాజకీయ లబ్ధి కోసం పార్టీలను విమర్శించే హక్కు అర్హత నీకు లేదని కోట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తేనె రాంచంద్రారెడ్డి అన్నారు. గురువారం నాడు వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల కేంద్రంలో అయన మాట్లాడారు. కోట్‌పల్లి మండల కేంద్రంలో 34వ పోలింగ్ బూత్‌లో తెలంగాణ రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ తన సతీమణి శివానీతో కలిసి బీఎల్ఓ వద్ద ఓటరు నమోదుకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఓటరు ప్రతి పౌరుడి రాజ్యాంగ బద్ధమైన హక్కు అని అన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమైన ఓటరు నమోదు కార్యక్రమాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యుడిగా పని చేసిన వ్యక్తిగా ఎన్నికల నిబంధనలు, ఓటరు నమోదు ప్రక్రియపై పూర్తి అవగాహన ఉండికూడా మాట్లాడటం మంచిది కాదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర శాసనసభ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై నిరాధార ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, చేసిన ఆరోపణలపై వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. బహిరంగ క్షమాపణ చెప్పే వరకు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డాక మహేశ్వర్ రెడ్డి, పట్లోళ్ల వెంకట్‌రాంరెడ్డి, సమ్మయ్య, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు శశికాంత్, కంకణాలపల్లి సర్పంచ్ పట్లోళ్ల రాజేందర్‌రెడ్డి, వెంకటేష్, వార్డు సభ్యులు సుదర్శన్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలిన జర్నలిస్టులు

**తలకొండపల్లి, జులై 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం నాడు నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఆమనగల్ బ్లాక్ కమిటీ నుంచి పలువురు జర్నలిస్టులు తరలి వెళ్లారు. హైదరాబాదులో సమాచార ప్రసార శాఖ కార్యాలయం టిడబ్ల్యూజే ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిర్వహించిన నిరసన కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులను అందజేసి జర్నలిస్టుని ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్టులకు ఉన్న ఇండ్ల స్థలాల్లో సమస్యలను పరిష్కరించి వారికి కేటాయించాలని సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ బ్లాక్ కమిటీ నుంచి పలువురు జర్నలిస్టులో తరలి వెళ్లారు. జిల్లా కమిటీ నాయకులు నరసింహ, అమంగల్ బ్లాక్ కమిటీ అధ్యక్షులు దరువుల శంకర్, బ్లాక్ కమిటీ ఉపాధ్యక్షులు శేఖర్, కార్యదర్శి తిరుపతి, రాజు, నాయకులు ఇమ్రాన్ యాదగిరి, రమేష్ ,రాజు , తదితరులు తరలి వెళ్లారు.

## స్ప్రింక్లర్స్ కోసం దరఖాస్తు చేసుకోండి

**తలకొండపల్లి, జులై 16, ప్రభాతవార్త:**

తలకొండపల్లి మండలంలోని ఆయా గ్రామాల చెందిన రైతులు స్పింకలర్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండలంలోని స్పింకలర్స్ కావలసిన ఆయా గ్రామాలకు చెందిన రైతులు పట్టేదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, ఆర్ ఓ ఆర్, రెండు పాస్ ఫోటోలు తోపాటు 9 వేల రూపాయల టీడీ జిల్లా అర్టికల్చర్ అండ్ సెరికల్చర్ రంగారెడ్డి జిల్లా డిడి తీసి అందజేయాలని ఆయన కోరారు.

## హనుమాన్ నామస్మరణతో మార్మోగిన కడ్తాల్

**కడ్తాల్, జులై 16, ప్రభాతవార్త: :** కడ్తాల్ పట్టణం హనుమాన్ నామస్మరణతో మార్మోగింది పట్టణంలోని హనుమాన్ ఘాట్ వద్ద ప్రతి ఏడాది సాంప్రదాయబద్ధంగా నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతాన్ని గురువారం శ్రీధర్ పంతులు, కడ్తాల్ మాజీ సర్పంచ్ తిరుమలగిరి వేణు పంతులు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్షీ ్మనరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మికంగా హనుమాన్ ఘాట్ నామస్మరణతో మారుమోగింది.. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ప్రతి మానవుడు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకొని ముందుకు సాగాలని దీంతో అన్ని విజయాలు సునాయాసంగా సాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ జంగారెడ్డి, సభ్యులు రమేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, నాయకులు గంప శ్రీను, కేశవరెడ్డి, అశోక్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఎం సంతోష్, కడ్తాల్ యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వీరేంద్ర గుప్తా, అమృతం పాండు, నాయకులు రామచంద్రయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురియకపోతే..

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులో లేని వారు ఆన్‌లైన్ ద్వారా ఫారాలను సమర్పించేలా చైతన్యం తీసుకురావాలని సూచించారు. మహిళా సంఘం సమావేశానికి హాజరైన కలెక్టర్, మహిళలు బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని, లింకేజీ రుణాలను సకాలంలో చెల్లించి ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని కోరారు. అలాగే, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి చేరేలా ద్వాక్రా మహిళలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ మహిళా శక్తి కుట్టు కేంద్రంలో విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఏకరూప దుస్తులను వెంటనే పాఠశాలలకు పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. తరిగోపుల పాఠశాల తనిఖీలో విద్యార్థుల విద్యా నైపుణ్యాలను చూసి అభినందించిన కలెక్టర్, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, డిఆర్ఓ స్వర్ణలత, డిఆర్డిఏ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి కవిత, ఏ డి ఏ వెంకటేశం, తహసీల్దార్ సాజిదా బేగం, వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంజీవ్ రాథోడ్,స్థానిక ప్రజాప్రతినిధులు బాబా ఖాన్, అమర్ పటేల్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లింగారెడ్డిగూడలో 15 ఏళ్ల విద్యుత్ సమస్యకు పరిష్కారం..

**షాద్‌నగర్, జులై 16, ప్రభాతవార్త :** ఫరూక్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామంలో గత 15 సంవత్సరాలుగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో పరిష్కారం లభించింది. గ్రామంలోని కొన్ని వీధుల్లో విద్యుత్ లైన్లు లేకపోవడంతో పాటు లోవోల్టేజ్ సమస్య కారణంగా ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామ ప్రజలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు అధికారులు కేవలం రెండు రోజుల్లోనే అవసరమైన విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి, లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎంపీ ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాము, వార్డు సభ్యులు వట్టేలా మల్లేష్ యాదవ్, సాయికుమార్, శశాంక్ గౌడ్, హరికృష్ణ యాదవ్, నరేందర్ రెడ్డి, గణేష్, గోదా జంగయ్య యాదవ్, షాబాద్ శంకరయ్య, సాధిక్ భాషతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



ఉత్తమ అవార్డు అందుకుంటున్న డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్

## డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్‌కు ఉత్తమ సేవా అవార్డు

**కుల్కచర్ల,జులై16, ప్రభాత వార్త;** ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా సేవలు అందించిన జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ వైద్య రంగంలో అత్యుత్తమ సేవలు అందించిన కుల్కచర్ల మండల ప్రాథ్మిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ ఉత్తమ సేవా అవార్డు లభించింది.గురువారం జిల్లా ఆరోగ్య ఖాఖ ఆధ్వ ర్యంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఉత్తమ అవార్డు ఇచ్చారు.మారుముల ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన ,సమయోచిత వైద్య సేవలు అందిండంలో చూపిన చొరవకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ పాటు, చౌడపూర్ మండల సెంట్ జ్యోతికి,మరియు స్టాఫ్ నర్స్ సాజక్‌కు అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ చేతుల మీదగా ఉత్తమ అవార్డు అందుకున్నారు.

## అప్పరెడ్డిగూడ పంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్‌కి ఘన సన్మానం

**నందిగామ, జులై 16, ప్రభాతవార్త :** నందిగామ మండలం అప్పరెడ్డి గూడ



అప్పారెడ్డి గూడలో బదిలీపై వెళ్తున్న కార్యదర్శిని సన్మానించిన నాయకులు.

గ్రామపంచాయతీలో కార్యదర్శిగా పనిచేసి తలకొండపల్లి దేవునిపడకల్ గ్రామానికి బదిలీపై వెళ్లిన నరేష్ గౌడ్‌కు గురువారం సర్పంచ్ మల్లేష్ ,ఉప సర్పంచ్ చిన్నంతర గారి ప్రభాకర్, పాలకవర్గం సభ్యులు పూలమాల శాలువవేసి సన్మానించి వీడుకోలు పలికారు. నూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి స్వప్నను సన్మానించి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేష్, ఉప సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా బదిలీలు సహజమని. అన్నారు. నిన్నటి వరకు అప్పారెడ్డి గూడ గ్రామ పురోగతికి అందించిన నరేష్ గౌడ్ సేవలను కొనియాడారు. ఎక్కడికి వెళ్ళినా భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ,ఆశీస్సులు అందజేయాలని భగవంతుని కోరుకున్నారు.

## లయన్స్‌క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**ఘట్‌కేసర్, జులై 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఘట్‌కేసర్ నారాయణగార్డెన్స్‌లో జరిగిన 2వ సంస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కె.గోవిందరాజ్, సంస్థాపన అధికారిగా లయన్ లక్ష్మణ్, ఇండక్షన్ అధికారిగా లయన్ డాక్టర్ జైన రమేశ్, మేడిపల్లి అధ్యక్షులు వేముల కేశవనాథంగౌడ్‌లు విచ్చేసి మాట్లాడారు. ఈసందర్భంగా 2026-27 సంవత్సరానికి గాను కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులుగా రేసు లక్ష్మారెడ్డి, కార్యదర్శిగా లయన్ బచ్చు నగేశ్‌కుమార్‌గుప్తా, కోశాధికారిగా లయన్ డాక్టర్ వేల్పుల రవికుమార్‌యాదవ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కమిటీని శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, లయన్ సభ్యులు సార శ్రీనివాస్‌గౌడ్, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మొల్లుగ జంగయ్య, కమలాకర్, బజాజ్, మురళీగౌడ్, సత్యనారాయణ, మహేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శారద, ప్రమోద్‌గుప్తా, రాఘవేందర్, రాంమోహన్, హిమబిందు, లక్ష్మామాధవి, మమతశర్మ, జి.రవీందర్, రాజ్‌కుమార్, సంతోష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, జులై 16, ప్రభాతవార్త:** విద్యుత్ తీగల కింద చెట్లకొమ్మల కత్తిరింపు కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు తాత్కాలికంగా అంతరాయం కల్గుతుందని ఘట్‌కేసర్ సెక్షన్ ఏఈ పవన్‌చంద్ తెలిపారు. 11 కెవి కొండాపూర్ డొమెస్టిక్ ఫీడర్ పరిధిలోని కొండాపూర్, బాలాజీనగర్, సోనుకాలనీ, పటేల్‌నగర్, సంఘమిత్ర, ప్రైమ్‌లాండ్ కాలనీలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11 కెవి మాదారం ఏజిఎల్ ఫీడర్ పరిధిలోని మాధారం, వ్యవసాయ పొలాలకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు, రైతులు గమనించి ముందస్తు జాగ్రత్తలు తీసుకొని తమకు సహకరించాలని ఏఈ సూచించారు.

## కాంట్రాక్టర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ఘట్‌కేసర్, జులై 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ కాంట్రాక్టర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఘట్‌కేసర్‌లో జరిగిన సమావేశంలో సర్కిల్ పరిధిలోని కాంట్రాక్టర్లు హాజరై ఏకగ్రీవంగా కమిటీని ఎంపిక చేశారు. కాంట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షులుగా కొండాపూర్‌కు చెందిన బొంత సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా బోదాస్ రవి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మొదబోయిన సంజీవ ముదిరాజ్, కోశాధికారిగా వరికుప్పల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రంజిత్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

## ఆగష్టు 3లోగా ఎమ్యూనరేషన్ ఫారం సమర్పించాలి

**ఘట్‌కేసర్, జులై 16, ప్రభాతవార్త:** ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఓటర్లకు సర్ ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేసేందుకు అవగాహన అవసరమని ఘట్‌కేసర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ డివిజన్ కొండాపూర్‌లో బుధవారం పోలింగ్ బూత్ నెంబర్లు 292, 293, 294ల పరిధిలో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలుసుకొని సర్ ప్రక్రియపై తెలియజేస్తూ ఎన్యూమరేషన్ ఫారాలను అందజేశారు. 2002 కంటే ముందు, తర్వాత ఓటర్ల జాబితాలో పేరు, బంధువుల వివరాలు నింపే విధానంపై బిఎల్‌ఓలు, బిఎల్‌ఏలు ఓటర్లకు అవగాహన కల్పించి తప్పులు లేకుండా పూర్తి చేసి ఆగష్టు 3వ తేదీలోగా అందజేయాలని ప్రభాకర్‌రెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, డిసిసి కార్యదర్శి మామిండ్ల ముత్యాలుయాదవ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిల్కూరి మచ్చేంధర్‌రెడ్డి, మత్స్యశాఖ సొసైటీ జిల్లా సభ్యులు మెడబోయిన వెంకటేశ్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు కడపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ డక్కి రమేశ్, మాజీ ఉపసర్పంచ్ కొంతం బాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, కొరుబోతు నాగరాజు, మీసాల సుధాకర్‌రావు, డిసిసి మాజీ కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు మేకల సునీల్‌కుమార్, ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, కేశవపట్నం అంజనేయులు, శశిధరణ్, గోరకంటి రవీందర్, బిఎల్‌ఏలు విజయ్‌కుమార్, మొల్గురం రాము, ప్రశాంత్, సార శ్రీనివాస్‌గౌడ్, శివరాత్రి సురేశ్, ఎం.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఈశ్వరమ్మపై శివచరణ్‌రెడ్డి వ్యాఖ్యలు గర్హనీయం

**ఘట్‌కేసర్, జులై 16, ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యురాలిగా నియమితులైన పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌పై రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జెక్కిడి శివచరణ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఘట్‌కేసర్‌లో నిరసన వ్యక్తం చేశారు.

ఘట్‌కేసర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో సభ్యులు పట్టణంలో రహదారిపై నిరసన ప్రదర్శన నిర్వహించి శివచరణ్‌రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. యాదవ సమాజం మనోభావాలను దెబ్బతీసేలా శివచరణ్‌రెడ్డి వ్యాఖ్యలు చేయడం సరికాదని బేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు మల్లేశ్‌యాదవ్, మాజీ అధ్యక్షులు రామకృష్ణయాదవ్, మేడ్చల్ జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మెట్టు గణేశ్‌యాదవ్, జంగయ్యయాదవ్, బాల్‌రాజ్‌యాదవ్, సత్యనారాయణయాదవ్, రమేశ్‌యాదవ్, యాదగిరియాదవ్, గణేశ్‌యాదవ్, సత్యనారాయణయాదవ్, అంజనేయులుయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, ప్రణయ్‌యాదవ్, రవికుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళికామాత దేవాలయాన్ని వాహనంతో ఢీ .. కేసునమోదు

**తలకొండపల్లి, జులై16, ప్రభాత వార్త;** తలకొండపల్లి గ్రామములోని శివాలయాన్ని గుర్తు తెలియని వాహనంతో ఢీ కొట్టిన సంఘటన చోటు చేసుకుంది.తలకొండపల్లి ఇన్స్పెక్టర్ వి. జానకి రామ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వాహనం అతివేగంగా, నిర్లక్ష ్యంగా నడుపుతూ తలకొండపల్లి గ్రామ శివారులోని దేవకి గార్డెన్ సమీపంలో ఉన్న .. కాళికామాత దేవి దేవాలయాన్నిబలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దేవాలయ గోడలు పూర్తిగా దెబ్బతిన్నాయి.ఈ ఘటనపై పెరమండ్ల జంగయ్య స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, వెంటనే ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు క్రైమ్ కానిస్టేబుల్ జాషువా సంఘటనా స్థలం సమీపంలోని సిసి కెమెరాలను పరిశీలించారు. సిసి ఫుటేజ్ ఆధారంగా వాహనాన్ని, ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను గుర్తించారు.డ్రైవర్ మిడ్జిల్ మండలం, వేముల



గ్రామానికి చెందిన కేంగురి రాఘవేందర్‌గా గుర్తించబడ్డారు. కేసును త్వరితగతిన ఛేదించిన కానిస్టేబుల్ జాషువాను ఇన్స్పెక్టర్ జానకి రామ్ రెడ్డి మరియు తలకొండపల్లి గ్రామస్తులు అభినందించారు.

# ఓటర్లకు బిఎల్‌ఓలు అవగాహన కల్పించాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 16, ప్రభాతవార్త:**

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ఓటర్లకు బిఎల్‌ఓలు అవగాహన కల్పించాలని, వారి సందేహాలను నివృత్తి చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు. గురువారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని ఫతేనగర్‌లో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను ఆయన సందర్శించి పర్యవేక్షించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ సర్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎన్యుమరేషన్ ఓటర్ల ఫారాల పూర్తి చేసిన వాటిని స్వీకరించి డిజిటలైజేషన్ వెంటనే పూర్తి చేయాలని అన్నారు.



ఫారాలు పూర్తి చేయటంతో ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత బిఎల్‌ఓలదేనని అన్నారు. ఫారాలు పూర్తి చేయటానికి బిఎల్‌ఓలు ఓటర్లకు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ స్పష్టం చేశారు.

మేడ్చల్ జిల్లా పరిధిలోని ఫతేనగర్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ దృశ్యం

# డంపింగ్ యార్డ్ రద్దే లక్ష్యం.. సిద్ధాపూర్ పోరాటానికి డికె అరుణ అండ!

**-50 గ్రామాల భవిష్యత్తు కోసం పోరాటం..**

**డంపింగ్ యార్డ్ రద్దుకు ప్రజల ఐక్య గర్జన**

**కొత్తూరు, జులై 16 (ప్రభాతవార్త):** కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయడమే అందరి లక్ష ్యమని, రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ఒక్కటై ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ పిలుపునిచ్చారు. డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమానికి మద్దతు తెలిపేందుకు గురువారం సిద్ధాపూర్ గ్రామానికి వచ్చిన మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను కలిసి పోరాట కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెంటనే. ఉపసంహరించుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మె సత్యనారాయణ మాట్లాడుతూ, సిద్ధాపూర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోని సుమారు 50 గ్రామాల ప్రజల జీవనాధారం, వ్యవసాయం, పర్యావరణంపై డంపింగ్ యార్డ్ తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఎక్కువ మంది చిన్న, సన్నకారు రైతులేనని, వారి భూములు, జీవనోపాధిని నాశనం చేసే నిర్ణయాన్ని



ఎంపి డికె అరుణకు వినతిపత్రం అందజేస్తున్న డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ

ప్రభుత్వం పునఃసమీక్షి ంచాలని కోరారు. ప్రభుత్వం జీవో నెం. 641ను రద్దు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షలకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. సిద్ధాపూర్ ప్రజల న్యాయమైన పోరాటానికి మద్దతు ప్రకటించిన ఎంపీ డీకే అరుణకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, పోరాట కమిటీ సభ్యులు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కల్వకుర్తి ఎమ్మెల్యేపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన ఆచారీ

**మండల కేంద్రంలోని గ్రామాల లింకు రోడ్లను పట్టించుకోని ఎమ్మెల్యే**

**రేషన్ బియ్యం జూలపల్లికి రాకపోతే తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిక 7**

**తలకొండ పల్లి జులై 16,ప్రభాత వార్త;**

నరేంద్ర మోడీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని,(సర్) ప్రక్రియలో భాగంగా తలకొండపల్లి మండల కేంద్రం లోని వివిధ గ్రామాలలో పర్యటించిన జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు.ఈ సందర్భంగా జూపల్లి లో ఆయన. మాట్లాడుతూ...తలకొండపల్లి మండలంలోని లింకు రోడ్ల అభివృద్ధిని నిర్లక్ ్యం చేయడంపై జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి మండిపడ్డారు. కల్వకుర్తి ఎమ్మెల్యే ఏకపక్షంగా వ్యవహరిస్తూ, ఇతర పార్టీల సర్పంచులు తమ పార్టీలోకి మారితేనే నిధులు ఇస్తామనడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోందని అబద్ధాలు చెప్పడం,మానుకోవాలని,ఎమ్మెల్యే తక్షణమే తన పద్ధతి మార్చుకోవాలని ఆచారి హెచ్చరించారు.కల్వకుర్తి ఎమ్మెల్యే వైఖరిపై ఆచారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తలకొండపల్లి గ్రామాల అభివృద్ధి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతోందని జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి స్పష్టం చేశారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ (జిరాంజి) పథకం నిధులతోనే పంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన పేర్కొన్నారు.కేంద్రం ఇచ్చే నిధులను ఎమ్మెల్యే తన ఇష్టానుసారంగా సొంత వ్యక్తులకు ఇస్తామనడం పద్ధతి కాదు.

**పక్షపాత రాజకీయం:** ఇతర పార్టీల సర్పంచులు కాంగ్రెస్ లోకి మారితేనే నిధులు ఇస్తామనడం సిగ్గుచేటు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పై. ఆరోపణలు వస్తున్నాయన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి బీజేపీ మంత్రుల నుంచి నిధులు తెస్తున్నారు.అయినప్పటికీ, పార్టీ మారితేనే నిధులు ఇస్తామని బీజేపీ కేంద్ర మంత్రులు ఎప్పుడూ అనడం లేదు.కల్వకుర్తి ఎమ్మెల్యే తక్షణమే తన ఏకపక్ష ధోరణిని మార్చుకోవాలి.తలకొండపల్లి మండల కేంద్రంలోని గట్టు ఇప్పలపల్లి,మెదక్ పల్లి,రాంపూర్, చంద్రధన,జూలపల్లి గ్రామాల బీటీ రోడ్లు ఏళ్ల తరబడి శిథిలావస్థలో ఉన్న రోడ్డుపై ప్రయాణికులు ప్రమాదాల బారిన పడి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు.గ్రామాల లోని రోడ్ల అభివృద్ధిపై ఏమాత్రం పట్టించుకోని ఎమ్మెల్యే,అలాగే కడ్తాల్ నుండి తలకొండపల్లి ఎక్స్ రోడ్డు వరకు మధ్యలో ఉన్న ఫారెస్ట్ లో ఉన్న శిథిలమైన రోడ్డును అభివృద్ధి చేయకపోవడం ఎమ్మెల్యే పనికి నిదర్శనం.

**ఎమ్మెల్యే వైఖరిని నిరసిస్తూ...** జూలపల్లి సర్పంచ్ కదారి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో జూలపల్లి గ్రామం నుండి గట్టు ఇప్పలపల్లి గ్రామం వరకు పాదయాత్ర చేసి తలకొండపల్లి తాసిల్దార్ ఆఫీస్ ముట్టడిస్తామని తల్లోజు ఆచారి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. .కల్వకుర్తి ఎమ్మెల్యే అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా ఇతర పార్టీల సర్పంచులను నాయకులను పార్టీ మాడితేనే అభివృద్ధికి సహకరిస్తానని పరోక్షంగా తెలపడం సమంజసం కాదు.నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామంలో ఈ మధ్యకాలంలో రేషన్ దుకాణంలో బహిరంగంగా బియ్యం అమ్ముతున్న రేషన్ డీలర్ ను గ్రామస్తులు పట్టుకొని చట్టబద్ధంగా పోలీసులకు పట్టించడం జరిగింది.ఆ కేసు కొనసాగుతుండగా..వేరే వ్యక్తులకు ఆ డీలర్ ఇవ్వకుండా ప్రజలకు బియ్యం రాకుండా చేస్తున్న మండల అధికారులు,నాయకుల నిర్లక్ ్యంతో ఈనెల జూలపల్లి ప్రజలకు రేషన్ బియ్యం రావడంలేదని జూలపల్లి సర్పంచ్ కదారి శేఖర్ యాదవ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.రెండు రోజులో గ్రామానికి రేషన్ బియ్యం రాకపోతే మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సర్పంచ్ శేఖర్ యాదవ్ తెలిపారు. ఆచారి మాట్లాడుతూ.. కల్వకుర్తి ఎమ్మెల్యే అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా ఇతర పార్టీల సర్పంచులను నాయకులను పార్టీ మాడితేనే అభివృద్ధికి సహకరిస్తానని పరోక్షంగా తెలపడం సమంజసం కాదు.నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది.

## సహకార సంఘం పిఏసి నియామకానికి కసరత్తు

**-అభ్యర్థుల ఎంపికలో నాయకుల మంతనాలు**

**ఘట్‌కేసర్, జులై 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం నామినేటెడ్ పర్సన్ ఇంచార్జ్ కమిటీ నియామకానికి అధికార కాంగ్రెస్‌పార్టీ కసరత్తు చేపట్టింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొని పిఏసీను నియమిస్తున్నది. కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొని సొసైటీలకు అర్హు లైన అభ్యర్థుల పేర్లను నమోదు చేసుకున్నారు. ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం పాత పాలకవర్గం స్థానంలో కొత్త పర్సన్ ఇంచార్జ్ కమిటీని ప్రభుత్వం నియమించనుంది. అధికారపార్టీకి చెందిన సీనియర్ నాయకులను కమిటీ సభ్యులుగా ఎంపిక చేసేందుకు పార్టీ ముఖ్యులు సమాలోచనలు చేస్తున్నారు. ఈనూతన పిఏసీ కమిటీ పదవీకాలం ఆరు నెలలు లేదా సహకార సంఘం ఎన్నికలు జరిగే వరకూ కొనసాగుతుంది. సహకార సంఘం పరిధిలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా వారి సేవలకు ఎక్కడా అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈతాత్కాలిక కమిటీని ఏర్పాటు చేస్తుంది.

సహకార సంఘం పూర్తిస్థాయి పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఈనూతన పర్సన్ ఇంచార్జ్ కమిటీ బాధ్యతలో ఉండే అవకాశం ఉంటుంది. ఘట్‌కేసర్ సహకార సంఘంలో అర్హు లైన 13 మంది సభ్యులను ఎంపిక చేసి కమిటీ నుంచి చైర్మన్, వైస్‌చైర్మన్‌లను నియమించుకునే అవకాశం ఉంది. ఘట్‌కేసర్ సొసైటీ చైర్మన్ పదవిని ఆశిస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకుల్లో మాజీ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, గత జడ్పీటీసీ, సహకార సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన పాలడుగు అమరేందర్‌రెడ్డి, సహకార సంఘం మాజీ డైరక్టర్ పన్నాల ప్రభాకర్‌రెడ్డి, పోచారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డిలు ఉన్నట్లు తెలుస్తోంది. సొసైటీలోని 13 డైరక్టర్ల పదవులకు గాను దాదాపు 75 మంది దాకా అధికార పార్టీ నాయకులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ జిల్లా పరిధిలోని సహకార సంఘం చైర్మన్, వైస్‌చైర్మన్, డైరక్టర్ల పదవులకు అధికారికంగా ప్రోటోకాల్ ఉండటంతో పదవులు ఆశిస్తున్న నాయకులు తమ ప్రయత్నాలు మొదలుపెట్టారు. కాగా డైరక్టర్ల ఎంపికకు సంబంధించి మంతనాలు చేసిన నేతలు డైరక్టర్ల పదవికి ఆరుగురి పేర్లను ఖరారు చేసినట్లు తెలుస్తోంది.

## ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం

**తాండూరు టౌన్, జులై 16, ప్రభాతవార్త :** ఎస్ఐఆర్ ప్రక్రియ వేగమంతంగా సాగుతున్నదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాతుల నాగరాజ్ తెలిపారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సూచన మేరకు బీఎల్‌వోలకు సంపూర్ణ సహకారం అందజేస్తూ తాండూరు మున్సిపల్ పరిధిలోని 36 వార్డులలో ప్రక్రియ చేపడుతున్నామని చెప్పారు.

అధికారులు ఉదయం నుంచి రాత్రి వరకు వార్డుల్లో పర్యటించి ఓటరు నమోదు ఫారాలను స్వీకరిస్తున్నారని చెప్పారు. ఇప్పటి వరకు 51 శాతం పూర్తయిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం మరో 10 రోజులు పాటు గడువు పొడగించినందున ప్రజలకు వెసలుబాటు లభించిందన్నారు. పార్టీలకు అతీతంగా కౌన్సిలర్లు కూడా ఎస్ఐఆర్‌కు సంపూర్ణ సహకారం అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఈ-కెవైసీ నమోదు కోసం రేషన్‌షాపులు ఈ నెలాఖరు వరకు తెరిచి ఉంచాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 16, ప్రభాతవార్త:**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని రేషన్‌కార్డుల లబ్దిదారులు ఈ-కెవైసీ ని నమోదు చేసుకోలేని వారు ఈ నెలాఖరులోపు నమోదు చేసుకోవాలని మేడ్చల్ జిల్లా ఫౌన సరఫరాల అధికారి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిసిఎస్ఓ కార్యాలయంలో రేషన్ డీలర్ల సంఘం వారితో ఈ-కెవైసీ నిర్వాహణపై సమీక్ష సమావేశంను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 22,52,492మంది రేషన్‌కార్డు సభ్యులు ఉన్నారని, ఇప్పటి వరకు 16,49,021మంది సభ్యులు ఈ-కెవైసీ ప్రక్రియను పూర్తి చేశారని అన్నారు. ఇంకా 6,03,471మంది రేషన్‌కార్డ సభ్యులు ఈ-కెవైసీ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉందని ఆయన అన్నారు. గతంలో కూడ పలుసార్లు అవగాహన కల్పించటం జరిగిందని, ఇంకా కొంత మంది ఈ-కెవైసీ నమోదు చేయలేదని అందుబాటులో ఉన్న రేషన్‌షాపులకు వెళ్లి ఈ-కెవైసీని నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 31వ తేదీలోపు పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ నెల బియ్యం పంపిణీ పూర్తి జరిగినప్పటికీ ఈ నెలాఖరు వరకు రేషన్‌షాపులను తెరిచి ఉంచి వంద శాతం ఈ-కెవైసీ పూర్తి చేసుకునేలా



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఫౌరసరఫరాల అధికారి కార్యాలయంలో రేషన్ డీలర్ల సంఘం వారితో మాట్లాడుతున్న డిసిఎస్ఒ శ్రీనివాస్‌రెడ్డి దృశ్యం

చూడాలని అన్నారు. ఈ-కెవైసీ పూర్తి జరిగేలా ప్రభుత్వానికి రేషన్‌డీలర్లు సహకరించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశానికి జిల్లా, మండల రేషన్‌డీలర్ల సంఘాల ప్రతినిధులు, పలువురు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



## గోల్కొండకు తరలిన కుమ్మరి శాలివాహన కులస్థులు

**మొయినాబాద్, జులై 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ఆధ్యాత్మిక వాతావరణం కల్పిస్తూ జరిగే బోనాల ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో మొదటి భాగమైన గోల్కొండ జగదాంబిక బోనాల ఉత్సవాలకు మండలంలోని హిమాయత్ నగర్ కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షుడు కుమ్మరి వినోద్ శాలివాహన ఆధ్వర్యంలో గోల్కొండ బోనాల ఉత్సవాలకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలోని శాలివాహన కుటుంబ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివెళ్లి గోల్కొండ జగదాంబికా అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా కుమ్మరి వినోద్ శాలివాహన మాట్లాడుతూ ప్రతి ఏటా బోనాల ఉత్సవాల్లో గోల్కొండ జగదాంబికా అమ్మవారికి మొదటి బోనాన్ని సమర్పించే హక్కు కుమ్మరులకు దక్కడం అందులో హిమాయత్ నగర్ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో తాము పాల్గొనడం సంతోషకరమన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా సాగిన ఈ బోనాల ఉత్సవాల సంబరాల్లో మాకు అత్యంత ప్రాధాన్యత దక్కినందుకు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నాము. అలాగే మొదటి బోనం సమర్పించిన కుమ్మరి సంఘం తరపున గౌరవిస్తూ తెలంగాణ ప్రభుత్వం తరపున ప్రత్యేక నిధులు కేటాయిస్తే మరింత వైభవంగా జరిగే అవకాశం ఉందని ఈ సందర్భంగా కుమ్మరి వినోద్ శాలివాహన వ్యక్త పరిచారు. గోల్కొండ జగదాంబికా బోనాల ఉత్సవాలకు తరలి వెళ్లిన వారిలో హిమాయత్ నగర్ కుమ్మరి సంఘం సభ్యులు ఉన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే బిజెఆర్ నగర్ అభివృద్ధి చెందింది

**మాజీ కార్పొరేటర్ పల్లపు రవి**

**జవహర్‌నగర్, జులై 16,ప్రభాత వార్త:** ప్రజాస్వామ్యంలో అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాల్సిన అవసరం ఉందని, ఓటరు నమోదు ప్రక్రియలో అధికారులు, రాజకీయ పార్టీలు అప్రమత్తంగా వ్యవహరించాలని జవహర్‌నగర్ మాజీ కార్పొరేటర్ పల్లపు రవి అన్నారు.ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పురస్కరించుకుని జవహర్‌నగర్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్, మల్లికార్జున్ నగర్‌లో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాన్ని గురువారం ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా పల్లపు రవి మాట్లాడుతూ, సర్వే మరియు డిజిటలైజేషన్ ప్రక్రియలో బీఆర్ఎస్ కార్యకర్తలు చురుకుగాపనిచేయడ అభినందనీయమన్నారు. ఓటరు నమోదు ఫారాలు ప్రతి అర్హుడికి అందేలా చూడాలని, ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా బీఎల్వోలు, బీఎల్ఏలు పూర్తి బాధ్యతతో పనిచేయాలని సూచించారు.బీజేఆర్ నగర్ కాలనీలోని పేదల ఇళ్లకు 58, 59 జీవోల ద్వారా పట్టాల రిజిస్ట్రేషన్లు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు.

దాదాపు 30 ఏళ్ల పాటు మట్టి రోడ్లకే పరిమితమైన బీజేఆర్ నగర్, బీఆర్ఎస్ పాలనలో డ్రైనేజీలు, సీసీ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు.ప్రజల్లో ప్రశ్నించే తత్వం పెరగడం ప్రజాస్వామ్యానికి మంచిదేనని, అయితే అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే విషయంలో ఎలాంటి నిరక్ష ్యం ఉండకూడదన్నారు.ఈ కార్యక్రమంలో విలా సాగర్(రవి) అహ్మద్, ఆనంద్, మురళీకృష్ణ, రమేష్, చంద్రమౌళి, వేణు, ధనలక్ష ్మి, ప్రశాంత్, కళావతి, జనలక్ష ్మి, బీఎల్వోలు అనురాధ, స్వాతి, సుజాత, మనీషా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి బాటలో నడుస్తాం : మాజీ జడ్పీటీసీ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 16, ప్రభాతవార్త :**

బషీరాబాద్ సొసైటీ చైర్మన్ ఎంపికపై తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సూచనలకే కట్టుబడి ఉంటామని మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నేత అజయ్‌ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం వారు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ పార్టీ నాయకులంతా ఏకతాటిపై నడవాలని వారు సూచించారు. క్రమశిక్షణ గల పార్టీలో నిమయ నిబంధనలను, అధినేత ఆదేశాలను పాటించాలని స్పష్టం చేశారు.

ఇటీవల సొసైటీ చైర్మన్ పదవిని ముందుగా ఎమ్మెల్యే సూచించిన వ్యక్తికి కాకుండా బీసీకి ఇవ్వాలని కొంతమంది పట్టుబట్టారని గుర్తు చేశారు. అందుకు అనుగుణంగా మాజీ జడ్పీటీసీ రాకేష్ మహారాజ్ పేరును ఎమ్మెల్యే ప్రతిపాదించారని తెలిపారు. అయితే, ఆయన సొసైటీలో సభ్యత్వం సీనియారిటీ లేనందున మరో బీసీ నేత అజయ్‌ప్రసాద్ పేరు ప్రతిపాదించారని గుర్తు చేశారు.

అధినేత నిర్ణయానికి కట్టుబడి పని చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉంటుందని స్పష్టం చేశారు. అందుకు విరుద్ధంగా పలువురు సీనియర్ నాయకులు జీవన్గిలో ప్రెస్‌మీట్ పెట్టి పార్టీకి నష్టం కలిగేలా వ్యవహరించడం తగదని హితవు పలికారు. తామంతా ఎమ్మెల్యే బాటలో నడుస్తామని, ఆయన సూచించిన వారికే మద్దతుగా నిలుస్తామని చెప్పారు.

# సిఎం ఆర్ ఎఫ్‌లు పంపిణీ

**శామీర్‌పేట, జులై 16, ప్రభాతవార్త:**

ఉద్దెమర్రి గ్రామానికి చెందిన శ్రీశైలంకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు మంజూరు కావటంతో మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి బాధితులకు చెక్కును అందజేశారు. గురువారం మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తన నివాస క్యాంపు ఆఫీస్‌లో మేడ్చల్ నియోజకవర్గంలోని పలువురికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. మూడుచింతలపల్లి మున్సిపాల్టీ ఉద్దెమర్రి గ్రామానికి చెందిన శ్రీశైలంకు 60వేల రూపాయలు, నర్సమ్మకు 30వేల రూపాయలు, జంగమ్మకు 10వేల రూపాయలు చెక్కులను బాధితులకు వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయంగా సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవి, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

# కట్టేసిన పశువులు మాయం

## ...పోలీసులకు ఫిర్యాదు

**శంషాబాద్ జులై 16, ప్రభాతవార్త :**

షెడ్‌లో కట్టేసిన పశువుల దొంగతనానికి గురైన ఘటన శంషాబాద్‌లో రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఇన్‌స్పెక్టర్ నరేందర్ రెడ్డి వివరాల ప్రకారం...శంషాబాద్ మండలం ఉట్‌పల్లి గ్రామానికి చెందిన గొండ శ్రీకాంత్ గౌడ్ (38), వ్యవసాయం చేస్తూ నివాసం ఉంటున్నారు. గ్రామ పరిధిలో వ్యవసాయ భూమి ఉండగా, దానికి ఆనుకుని ఉన్న "గ్రాండ్ విల్లా" వెంచర్‌లో ఒక ప్లాట్‌లో పశువుల షెడ్ నిర్మించుకున్నారు.బుధవారం రాత్రి 7:20 గంటల సమయంలో శ్రీకాంత్ పశువులకు పాలు పితికిన అనంతరం 5 ఆవులు మరియు 2 దూడలను పశువుల షెడ్ సమీపంలోని గ్రాండ్ విల్లా వెంచర్‌లోని ఖాళీ ప్రదేశంలో కట్టివేసి ఇంటికి వెళ్లారు.

గురువారం ఉదయం సుమారు 6:00 గంటలకు పాలు పితికేందుకు వెళ్లగా ఆవులు మరియు దూడ కనిపించలేదు.పశువుల కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఎటువంటి సమాచారం లభించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు తన పశువులను దొంగిలించినట్లు అనుమానిస్తు శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



పోచారం డివిజన్ మక్త గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి సమస్యలను అడిగితెలుసుకున్న కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్ తదితరులు.

## ప్రభుత్వ పాఠశాలను అన్ని వసతులతో ఆధునీకరిస్తా

**డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్**

**ఘట్‌కేసర్ రూరల్, జులై 16, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను దశలవారిగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రె రాజేశ్ అన్నారు. డివిజన్ పరిధిలోని మక్త గ్రామం ప్రాథమిక పాఠశాలను డివిజన్ పార్టీ అధ్యక్షుడు మాజీ వార్డు సభ్యుడు బండ్లగూడ వాణినగేశ్‌తో కలిసి గురువారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, నెల కొన్న సమస్యలను రాజేశ్ ప్రధానోపాధ్యాయురాలును అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు వాల్ పెయింటింగ్ వేయిస్తానని తెలిపారు. మాజీ వార్డు సభ్యుడు బండ్లగూడ వాణినగేశ్ పాఠశాలకు కావాల్సిన ఫర్నీచర్ విరాళంగా అందజేయనున్నట్లు తెలిపారు. పాఠశాల ఆవరణలో ఫ్లోరింగ్ సిమెంటుతో చదును చేస్తామని పాఠశాలను తమ ఆధ్వర్యంలో ఆధునీకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్‌తో పాటు స్థానిక మాజీ వార్డు సభ్యురాలు బి. వాణినగేశ్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కె. వినోద్, నాయకులు బండ్లగూడ నగేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అఖిల తదితరులున్నారు.

## గొర్రెలు, మేకలకు టీకాలు



రావల్‌కోల్ గ్రామంలో గొర్రెలకు టీకాలు వేస్తున్న పశు వైద్యులు

**మేడ్చల్, జులై 16, ప్రభాతవార్త :** ఎల్లంపేట మున్సిపల్ పరిధి రావల్ కోల్ గ్రామంలో గొర్లకు, మేకలకు పీపీఆర్ వ్యాక్సిన్‌ను పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక పశువైద్యాధికారి కురుమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గొర్లకు, మేకలకు పిపిఆర్ టీకాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎక్కల దేవి కొమరయ్య, విఎల్ఓ శోభారాణి, జెవిఒ శంకర్ రెడ్డి, ఓఎస్‌లు శ్రీనివాస్, తిరుపతి, గొర్రెలు మేకల పెంపకం దారులు రమేష్, మామిళ్ల చంద్రయ్య, బొల్లబోయిన శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సేవలు అందించుటకు సిద్ధంగా ఉండండి!

**కోఆర్డినేటర్లు..**




**కొందుర్గు ,జులై 16, ప్రభాతవార్త :** అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు కాపాడేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని 108,102 అంబులెన్సుల కోఆర్డినేటర్లు రాజబాబు, శ్రీహరిలు సిబ్బందికి సూచించారు.

గురువారం నాడు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో గల 108, 102 అంబులెన్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్సులు ఎప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. అవసరమైన మందులు, ఆక్సిజన్ సిలిండరులు ఎప్పుడు నిల్వ ఉండేలా జాగ్రత్తగా ఉండాలన్నారు. సిబ్బంది పనితీరు , రిజిస్టర్ ను వారు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితిలో వెంటనే స్పందించి సకాలంలో రోగులకు చికిత్సలు అందించి ప్రాణాలు కాపాడుటకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.

## 160మంది విద్యార్థులకు ఉచితంగా బూట్లు పంపిణీ

**శామీర్‌పేట,జులై 16, ప్రభాతవార్త:** విద్యార్థులకు ఉచితంగా సేవా భాగంగా పొన్నాల్ కౌన్సిలర్ ఎం.మౌనికశివవీరప్రసాద్ షూస్ (బూట్లు)



పొన్నాల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా షూస్‌ను స్థానిక కౌన్సిలర్ ఎం.మౌనికశివవీరప్రసాద్‌తో కలిసి ఎంసిపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ పంపిణీ చేసిన దృశ్యం



.పొన్నాల్ పాఠశాలలో విద్యార్థులకు షూస్‌ను కౌన్సిలర్ ఉచితంగ అందజేయటంతో సంతోషంలో విద్యార్థుల దృశ్యం

అందజేయటం ప్రశంసనీయమని మూడుచింతలపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ పేర్కొన్నారు. గురువారం మూడుచింతలపల్లి మున్సిపల్‌లోని పొన్నాల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా కౌన్సిలర్ ఎం.మౌనికశివవీరప్రసాద్ కూతురు మానసి పుట్టిన రోజును పురస్కరించుకుని 160మంది విద్యార్థులకు షూస్ (బూట్లు) అందజేయగా, వీటిని మూడుచింతలపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు ఎక్కువగా ఉంటారని వారికి సేవలు అందించటం సామాజిక బాధ్యత అని, విద్యార్థులకు షూస్ స్థానిక కౌన్సిలర్ మౌనికశివవీరప్రసాద్ కూతురు పుట్టిన రోజును పురస్కరించుకుని ఒకేసారి షూస్‌ను విద్యార్థులకు అందించి వారిని ప్రోత్సహించటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో 11వార్డు కౌన్సిలర్ కొలాను రాజు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్ అజయ్‌లక్ష్మి, నాయకులు రమేశ్, రత్నం, భూపాల్, పాపయ్య, మల్లేశ్, బాలు, అనిల్ కృష్ణ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షినటరాజన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 16, ప్రభాతవార్త :** నామినేటెడ్ పోస్టులలో సీనియర్ నేతలకు సముచిత స్థానం కల్పించాలని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్‌ను తాండూరు కాంగ్రెస్ నాయకులు కోరారు. గురువారం సీనియర్ నేతలు చెనిమిళ్ల మల్లన్న, కోర్వార్ నాగేష్, హబీబ్‌లాల తదితరులు మీనాక్షికి వినతిపత్రం సమర్పించారు. సుమారు 40 ఏళ్లుగా తాండూరులో క్రమశిక్షణతో పార్టీకి సేవలు అందిస్తున్నామని తెలిపారు. తమలో ఎవరికైనా నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని కోరారు.



# ఘనంగా వారాహి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



వారాహి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీపోచమ్మ తల్లి



**జవహర్‌నగర్, జులై 16 ,ప్రభాతవార్త:** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్‌నగర్ శ్రీరామ్‌నగర్ కాలనీలో గల శ్రీపోచమ్మ తల్లి దేవాలయంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని వారాహి నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల తొలి రోజున అమ్మవారు శ్రీవారాహి దేవి అలంకరణలో భక్తులకు దివ్యంగా దర్శనమిచ్చారు.

ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ మాట్లాడుతూ, వారాహి దేవి స్వరూపంలో అలంకరించబడిన పోచమ్మ తల్లిని దర్శించుకోవడం ఎంతో పుణ్యప్రదమని అన్నారు. అమ్మవారి అనుగ్రహంతో జవహర్‌నగర్ ప్రజలతో పాటు జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.

అమ్మలగన్న అమ్మ, ముగ్గురమ్మల మూలపుటమ్మ అయిన శ్రీపోచమ్మ తల్లి ఈ రోజు నుంచి వారాహి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నందున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆమె కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు, కాలనీవాసులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కళకళలాడింది.

# డంపింగ్ యార్డును బేషరతుగా ఎత్తివేయాలి

**- డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాటంలో ప్రజా భాగస్వామ్యం ముఖ్యం**

**- కార్మికనగర్ పాదయాత్రలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత జె.వి. చలపతిరావు పిలుపు**

**జవహర్‌నగర్, జులై 16,ప్రభాత వార్త:** జవహర్‌నగర్ రాంకీ చెత్త డంపింగ్ యార్డు తొలగింపుకై కొనసాగుతున్న ప్రజా పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ పిలుపునిచ్చారు. కీసర సర్కిల్ పరిధిలోని కార్మికనగర్ కాలనీలో గురువారం నిర్వహించిన పాదయాత్రలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జె.వి. చలపతిరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జె.వి. చలపతిరావు మాట్లాడుతూ, జవహర్‌నగర్ డంపింగ్ యార్డు బాధిత ప్రాంతాల ప్రజలకు ప్రజాపాలన, సంక్షేమ పథకాలు వర్తించవా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్యం, ప్రాణాల కంటే కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం బాధాకరమని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే డంపింగ్ యార్డును తొలగించి, రాంకీ యాజమాన్యం ప్రజలపై చేపడుతున్న బెదిరింపులు, కక్షపూరిత చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర అనంతరం నిర్వహించిన సభలో డంపింగ్ యార్డును బేషరతుగా ఎత్తివేయాలని, కలుషితమైన భూమి, నీరు, గాలిని శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేయాలని, చెత్త రవాణా వల్ల కలుగుతున్న దుర్వాసనలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్య భద్రత, పర్యావరణ పరిరక్షణను రాజ్యాంగబద్ధ హక్కుగా గుర్తించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



ఈ కార్యక్రమానికి పోరాట కమిటీ కోశాధికారి, ఐఎఫ్‌టీయూ నాయకుడు పి. శివబాబు అధ్యక్షత వహించగా, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఆర్. నర్సింహ గౌడ్, సీపీఐ, సీపీఎం, న్యూడెమోక్రసీ, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఉద్యమ గేయాలు డంపింగ్ యార్డు సమస్యపై కళాకారులు ఆలపించిన ఉద్యమ గేయాలు కార్మికనగర్ వాసులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పాటల ద్వారా సమస్య తీవ్రతను ప్రజలకు వివరించడంతో సభలో పాల్గొన్న వారిలో చైతన్యం నింపాయి. అలాగే ఈ నెల 26న నిర్వహించనున్న మేధావుల సదస్సును విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# మజీద్‌పూర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**..అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి**

**..మున్సిపల్ నిధులు 9లక్షల రూపాయలతో నిర్మాణ పనులకు మంజూరు**

**శామీర్‌పేట, జులై 16, ప్రభాతవార్త:** అలియాబాద్ మున్సిపాల్టీ పరిధిలోని మజీద్‌పూర్‌లో 10, 11 వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపాల్టీ పరిధిలోని (మజీద్‌పూర్‌లో) 10,11వార్డులలో మున్సిపల్ జనరల్ నిధుల నుంచి 9లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మంజూరు ఉండటంతో ఆమెతో పాటు కమిషనర్, కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రజలకు మెరుగైన పారిశుద్య సౌకర్యాలు కల్పించటానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. పారిశుద్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుల కౌన్సిలర్లు సరసం వనజ అశోక్‌రెడ్డి, సామల జశ్వంత్‌రెడ్డి, కమిషనర్ ఎన్.వెంకట్‌రెడ్డి, ఎఇఇ సనాషాహిన్, మేడ్చల్ ఎఎంసి డైరెక్టర్ తుంకి బిక్షపతి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, పురపాలక సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు ఎస్.అశోక్‌రెడ్డి, ఎల మల్లేశ్, నాయకులు బాస్కర్‌గౌడ్, పలువురు నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**..ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలి..**

ప్రతి ఇంటి భవనం ప్రాంగణంలో వర్షపు నీటి సంరక్షణ (ఇంకుడు గుంతలను)



మజీద్‌పూర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి,పాల్గొన్న కమిషనర్, కౌన్సిలర్లు, తదితరుల దృశ్యం

వ్యవస్థలను ఏర్పాటు చేయాలని అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి, కమిషనర్ ఎన్.వెంకట్‌రెడ్డిలు గ్రామ ప్రజలకు సూచించారు. క్యాచ్ ది రైన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జల్‌శక్తి అభియాన్..క్యాచ్ ది రైన్-2026 కార్యక్రమంలో భాగంగ అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో ఇళ్ల వద్ద వర్షపు నీటి సంరక్షణ (ఇంకుడుగుంతలు) కార్యక్రమాలను చేపడుతున్నట్లు ప్రజలు సహకరించాలని వారు కోరారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ఘట్‌కేసర్ రూరల్, జులై 16, ప్రభాత వార్త:** విద్యార్థులు మత్తు పదార్థాల పట్ల అవగాహన కల్గిఉండి వాటికి దూరంగా ఉండాలని పోచారం ఐటీ కారిడార్ సిఐ కనకయ్య గౌడ్ అన్నారు. పోచారం డివిజన్ కొర్రెముల కమ్యూనిటీ హాలులో గురువారం రోజున మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐదు స్కూళ్లకు చెందిన దాదాపు 500 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐ కనకయ్య గౌడ్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటివి తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. విద్యార్థులు తమ భవిష్యత్తును బంగారుమయంగా ఉండాలంటే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. మత్తుకు ఆలవాటు పడి తమ జీవితాలను దుర్భరం చేసుకోవద్దని అన్నారు. విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలతో నిత్యం కొద్దిగా సమయం కేటాయించి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని, వారి నడవడికను పర్యవేక్షించాలని అన్నారు. విద్యార్థులు తమకు ఎద్దైనా సమస్య ఎదురైతే తల్లితండ్రులకు తెలుపాలని సూచించారు. సెల్‌ఫోన్‌కు ఎడిట్ కావద్దని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కర్రె రాజేశ్, కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాది పి. అమరేందర్‌రెడ్డి, నాయకులు కె. వినోద్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోచారం ఐటీ కారిడార్ ఎస్సైలు, ఆయా పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పోచారం డివిజన్ కొర్రెముల కమ్యూనిటీ హాలులో పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న సీఐ కనకయ్య గౌడ్ తదితరులు.

## కేంద్రం నిధులను పంచాయతీల కరెంటు బిల్లుకు ముడి పెట్టడం తగదు

**పరిగి, జులై 16, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం అందించే 15వ ఆర్థిక సంఘం నిధులను పంచాయితీలకరెంట్ బిల్లులకు ముడి పెట్టడం సమంజసం కాదని వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బి.రాములు ముదిరాజ్ తెలిపారు..అరకొర నిధులతో గ్రామ పంచాయితీల అభివృద్ధి పనులకు ఇప్పటికే సర్పంచులు,పంచాయితీ కార్యదర్శులు సతమతం అవతున్నారని, పంచాయితీ కి వచ్చిన కేంద్రం నిధులను గ్రామాల అభివృద్ధికి వాడకుండా , పెండింగ్ లో ఉన్న కరెంటు బిల్లు కు నిధులు ఉపయోగించడం పై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని రాములు పేర్కొన్నారు.. సర్పంచులు గెలిచి సుమారు ఆరు నెలలు గడిచిన కూడా గ్రామపంచాయితీలకు సరైన నిధులను విడుదల చేయలేదని, కేంధ్రం నుంచి వచ్చిన నిధులను కరెంటు బిల్లుకు ఉప యోగిస్తే గ్రామాల అభివృద్ధి ఎలా అన్న సందేహం ప్రతీ సర్పంచులో ఉందన్నారు .ఎప్పటినుంచో పెండింగ్ లో ఉన్న బిల్లులకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు..పంచాయతీ కరెంట్ బిల్లులు కట్టని సర్పంచుల పైన చర్యలుంటాయని బెధిరింపులకు గురి చేస్తున్నారని, పంచాయతీ కార్యదర్శులకు మెమోలు జారీచేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని రాములు పేర్కొన్నారు. ఇలాంటి చర్యలను వెంటనే మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాములు విజ్ఞప్తి చేశారు.. సర్పంచులు ఎవ్వరుకూడా ఆందోళన చెందొద్దని, అవసరమైతే సర్పంచుల హక్కులకై పోరాటం చేస్తామన్నారు.



ఎంపి డికె అరుణకు వినతిపత్రం అందజేస్తున్న జెఎసి చైర్మన్ మచ్చ సుధాకర్‌రావు

## మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎంపికి వినతి

**జిల్లెడు చౌదరిగూడ,జులై 16,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోనే నిర్మించాలని కోరుతు మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణకు మండల జెఎసి చైర్మన్ మచ్చ సుధాకర్‌రావు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో నూతన పోలీస్‌స్టేషన్ భవనాన్ని నిర్మించేందుకు డిఐజి ఎంపి లేఖ వ్రాస్తనని తెలినట్లు తెలిపారు.

లాల్‌పహడ్‌లో నూతన పోలీస్‌స్టేషన్ నిర్మించడం వల్లన మండల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో నూతన పోలీస్‌స్టేషన్ భవనాన్ని నిర్మించేందుకు సహకరించాలని ఆయన కోరారు.

# నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**జిల్లెడు చౌదరిగూడ,జులై 16,(ప్రభాతవార్త):** నూతన ఎంపిడిఓ కార్యాలయ నిర్మాణంలో నాణ్యత ప్రమానాలు తప్పనిసరిగా పాటించాలని ఎంపిడిఓ పుష్పలత, తహసీల్దారు జగదీశ్వర్‌లు అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో నూతనంగ నిర్మిస్తున్న ఎంపిడిఓ భవనం స్లాబు పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపిడిఓ భవనం త్వరిగతిన పూర్తి చేయాలని అన్నారు. నూతన భవనం పూర్తి చేసి మండల ప్రజల సమస్యలు పరిష్కరించాలన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, సర్పంచ్‌లు శ్వేత, రాంచంద్రయ్య, బందయ్య,నీలయ్య, చందునాయక్, జంగయ్య, మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణ, రజిత, ఎల్లేశ్వర్, సీమ్, బాల్‌రాజు. హర్షద్, మానిక్యరావు, నాగరాజు, జగన్మోహన్‌రెడ్డి, నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



స్లాబు పనులు ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు



ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న తహసిల్దార్ రాజేందర్ రెడ్డి

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-ఎస్ ఐ ఆర్ పరిశీలనలో తహసిల్దార్ రాజేందర్ రెడ్డి**

**కేశంపేట,జులై 16, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కేశంపేట తహసిల్దార్ రాజేందర్ రెడ్డి అన్నారు. కేశంపేట మండల పరిధిలో ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమ పనులను తహసిల్దార్ రాజేందర్ రెడ్డి గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాజేందర్ రెడ్డి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు, ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలతో పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల ప్రజలకు చేకూరే ప్రయోజనాలను వివరించారు. లబ్ధిదారులందరికీ ఈ పథకం సక్రమంగా అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్‌తో పాటు స్థానిక రెవెన్యూ అధికారులు, గ్రామ ఉప సర్పంచ్ దండే రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల పెంటయ్య ముదిరాజ్, వార్డు సభ్యుడు జింకల యాదయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎలుగనమోని శ్రీహరి, బిఎల్ఓ విజయలక్ష్మి ,, గంటల జంగయ్య, కుమ్మరి శ్రీనివాస్ లు, కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

**కేశంపేట తహసిల్దార్ రాజేందర్ రెడ్డి**



చింతకుంటపల్లి గ్రామాన్ని సందర్శించిన తహసిల్దార్ రాజేందర్ రెడ్డి ,ఆర్-ఎస్ఈటిఐ డైరెక్టర్ సురేందర్ బృందం

**కేశంపేట, జులై 16, ప్రభాతవార్త :** మహిళలు స్వయం శక్తితో ఎదగాలని వృత్తి నైపుణ్యం పెంపొందించాలని తహసిల్దార్ రాజేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ అన్నారు. గురువారం కేశంపేట మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామాన్ని (స్వర్ణ భారతి )ఆర్-ఎస్ఈటిఐ యూనియన్ బ్యాంక్ బృందం సందర్శించారు. మహిళలు స్వయం శక్తితో ఎదిగేందుకు ఆర్థిక సహాయాన్ని అందించాలని ఆర్ శెట్టి డైరెక్టర్‌ను సంప్రదించగ వారు సానుకూలంగా స్పందించి ఆర్-ఎస్ఈటిఐ డైరెక్టర్ సురేందర్ బృందం గ్రామానికి విచ్చేసి మహిళలతో వారి అభిప్రాయలను తెలుసుకోవడం జరిగిందన్నారు. గ్రామ సర్పంచ్ పోచముని రమేష్ యాదవ్ అభిప్రాయం మేరకు 15రోజుల పాటు జ్యూట్ బ్యాగ్స్ తయారీపై గ్రామంలోనే శిక్షణ ఇవ్వడానికి అంగీకరించారు, శిక్షణలో భాగంగా భోజన వసతి, సర్టిఫికెట్, ఉచిత మెటీరియల్ అందించబడునని తెలిపారు , ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్, తోపాటు యూనియన్ బ్యాంక్ డైరెక్టర్ సురేందర్,,ప్రగతి వెల్ఫేర్ సొసైటీ కోఆర్డినేటర్ ద్యాగ శంకర్ యాదవ్, సెక్రటరీ మురళి, వార్డ్ సభ్యులు మనీష, జువీతి పద్మ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు .

## శరవేగంగా మార్కెట్ కమిటి అభివృద్ధి

**చైర్మన్ ఆంజనేయులు**

**కుల్కచర్ల,జులై 16, ప్రభాతవార్త:** శరవేగంగా మార్కెట్ కమిటి అభివృద్ధిపనులు కొనసాగుతున్నాయని మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జరుగుతున్న మార్కెట్ కార్యాలయ నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషితో మరెన్నో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భరత్‌కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అనురాగ్ యూనివర్శిటీలో రక్తదాన శిబిరం

**ఘట్‌కేసర్ రూరల్, జులై 16, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ పరిధిలోని అనురాగ్ యూనివర్శిటీలో గురువారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 250 మంది విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తం దానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజంపట్ల నిబద్ధతతో అనురాగ్ యూనివర్శిటీ రక్తదాన శిబిరం నిర్వహించిందని కళాశాల డీన్ వి. విజయ్‌కుమార్ అన్నారు. కళాశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, జూబ్లీహిల్స్ వైటల్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహిం చినట్లు తెలిపారు. ఎన్ఎస్ఎస్ యూనిట్లు 2,3,4,6ల వాలంటీర్లు పాల్గొని రక్తాన్ని దానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సెల్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ సి. మల్లేశ్, కో ఆర్డినేటర్ పి. చిన్న శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆఫీసర్లు టి. పురుషోత్తమ్, బి. సంతోశ్‌కుమార్, బాలకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నందిగామలో గ్రంథాలయ భవన నిర్మాణానికి సర్పంచ్ కొమ్ము కృష్ణ భూమి పూజ

**నందిగామ, జులై 16, ప్రభాతవార్త :** నందిగామలో



ఎన్నో ఏళ్ల నాటి యువతి, యువకుల, పూర్వ విద్యార్థుల నిరీక్షణ సర్పంచ్ కొమ్ము కృష్ణ, పాలకవర్గం ఆధ్వర్యంలో ఫలించింది. పీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ పథకం ద్వార రూ. 21 లక్షలతో గ్రంథాలయ భవన నిర్మాణ కోసం గురువారం హైస్కూల్లో భూమి పూజ చేశారు. ఎన్నో ఏళ్లనాటి స్వప్నం కొమ్ము కృష్ణ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్మించబోతున్నందుకు గ్రామప్రజలు,యువతి,యువకులు,పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, పీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ ఎఈ శివకుమార్, హెచ్ బి ఎల్ సి ఎస్ ఆర్ మేనేజర్ కృష్ణంరాజు, ఆ సంస్థ హెచ్‌ఆర్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, హైస్కూల్ హెడ్ మాస్టర్ సుధాకర్, పి ఈ టి శ్రీనివాస్ ,గ్రామ కార్యదర్శి వై వి రాజు,వార్డు సభ్యులు అగ్గిప్రసాద్, శివగల్ల ప్రవీణ్, శివవ గళ్ల సురేష్ ,బొమ్మగళ్ళ నర్సింలు, టైలర్ కృష్ణ, కిట్టు నాయకులు బి కృష్ణ యాదవ్, పిట్టల రాములు, జ్ఞానేశ్వర్ ,కేశమోని రామచంద్రి, అభిరామ్ రెడ్డి, రహిమత్ ఆలీ, సంపత్ ,నరేందర్,ఎర్రగారి రమేష్, మరక రమేష్ తది తరులు పాల్గొన్నారు.